VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

702592

సంపుటి 17, సంచిక 29] విజయవాడ 10—5—1967 బుధవారం [6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	పేపరు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00



రాష్ట్రపతిగా కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులలో కాంగ్రెసు అభ్యర్థికి 150 ఓట్లు, ప్రతిపక్షాలఅభ్యర్థికి 132 ఓట్లు

న్యూఢిల్లీ, మే 9

రాష్ట్రపతిగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జాకిర్‌హుస్సేన్ ఎన్నికైనట్లు నేడిక్కడ ప్రకటించారు.

447 మంది పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జాకిర్ హుస్సేన్‌కు అనుకూలంగా ఓటు చేయగా. శ్రీ కోకా సుబ్బారావుకు అనుకూలంగా 278 మంది పార్లమెంటు సభ్యులు ఓటు చేశారు.

ఢిల్లీలో జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి అనుకూలంగా 483 మంది పార్లమెంటు సభ్యులు ఓటు చేయగా ప్రతి పక్షాల అభ్యర్థి శ్రీ హబీబ్‌కు అనుకూలంగా 193 ఓట్లు పడటం ఈ సందర్భంలో గమనార్హం.

శ్రీ జాకిర్ హుస్సేన్‌కు వివిధ రాష్ట్రాలలోని శాసనసభ్యులు 2166మంది ఓటు చేయగా శ్రీ కోకా సుబ్బారావుకు అనుకూలంగా 1829 మంది శాసనసభ్యులు ఓటు చేశారు.

ఆంధ్ర శాసనసభ్యులలో డాక్టరు జాకిర్‌హుస్సేన్‌కు 150 మంది,ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీకోకా సుబ్బారావుకు 132మందిఓటు చేశారు

ఓట్లలెక్కింపు పూర్తయ్యేసరికి డాక్టరు హుస్సేన్‌కు మొత్తం 1 07 273 పాయింట్ల మెజారిటీ లభించింది.

శ్రీ జాకిర్ హుస్సేన్ మొత్తం 4,71,244 పాయింట్లను సంపాదించుకోగా ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ కోకాసుబ్బారావుకు మొత్తం 3,63,971 పాయింట్లు వచ్చాయి.

పార్లమెంటు సభ్యుల ఓట్లద్వారా శ్రీ జాకిర్‌హుస్సేన్‌కు 2,57,472 పాయింట్లురాగా, శ్రీ కోకాసుబ్బారావుకు 1,60,128 పాయింట్లు వచ్చాయి

రాష్ట్రశాసనసభలలో శ్రీ హుస్సేన్‌కు 213 772 పాయింట్లురాగా, శ్రీ కోకాసుబ్బారావు 2,03,843 పాయింట్లు సంపాదించుకున్నారు.

పార్లమెంటు ఓట్లలో డాక్టర్ జాకిర్ హుస్సేన్‌కు 97 వేల పాయింట్లు మెజారిటీ లభించింది.

ఒక్క ఆంధ్రలో తప్ప, మరెక్కడా కాంగ్రెసు ఓట్లు అంతగా చీలకుండాపోయింది.

రాష్ట్రపతి ఎన్నిక ఓట్ల లెక్కింపు నేడిక్కడ ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది.

11.45 నిముషాలకు నాలుగు రాష్ట్రాల పెట్టెల ఓట్ల లెక్కింపు పూర్తయింది మొదటి నాలుగింటిలోను మూడు రాష్ట్రాలలో డాక్టరు జాకిర్ హుస్సేన్‌కు అధికత్వత వున్నదని, ఒక రాష్ట్రంలో శ్రీ కోకాసుబ్బారావుకు అధికత్వత వున్నదని అనధికార వర్గాల వారు తెలుపుతున్నారు.

మధ్యాహ్నం 12-30 గంటలకు 11 రాష్ట్రాల ఓట్ల లెక్కింపు పూర్తయింది అప్పటికి జాకిర్ హుస్సేన్ 9 వేల పాయింట్లకు పైగా మెజారిటీతో వున్నారు.

పావు తక్కువ రెండు గంటలకు డాక్టరు హుస్సేన్ మెజారిటీ 18 వందల పాయింట్లకు పడిపోయింది. కేరళ ఓట్ల లెక్కింపుతో ఈ మెజారిటీ ఎడమైంది. కేరళలో 83 మంది శాసనసభ్యులు శ్రీ కోకా సుబ్బారావుకు, 30 మంది సభ్యులు శ్రీ హుస్సేన్‌కు ఓటు చేశారు.

సరిగా ఒంటి గంటకు జాకిర్‌హుస్సేన్ మెజారిటీ 1607 పాయింటు వుంది.

అప్పటికి బీహార్, రాజస్థాన్, మైసూరు, పార్లమెంటు పెట్టెలలో ఓట్ల లెక్కింపు ప్రారంభించబడిన. ఆ లెక్కింపు పూర్తి కాలేదు. కాగా మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ పెట్టెలు ఇంకా తెరవవలసివున్నాయి.

రాజస్థాన్, మైసూరు రాష్ట్రాల ఓట్లు లెక్కింపు పూర్తయ్యేసరికి జాకిర్ హుస్సేన్ మెజారిటీ 8 వేల పాయింటుకు పైగా వుంది.

బీహార్ ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి జాకిర్ హుస్సేన్ మెజారిటీ ఒక్క 3731 పాయింటుకు పడిపోయింది.

జాకిర్ హుస్సేన్ జీవిత విశేషాలు

రాష్ట్రపతిగా పదవీ విరమణచేసిన డాక్టర్ రాధాకృష్ణన్‌పదవికే మారిన రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఉపాధ్యాయ వృత్తిలో కొంతకాలం ఉన్నారు.

ఢిల్లీలోని ప్రముఖ విద్యాసంస్థలలోడాక్టర్ జాకిర్‌హుస్సేన్ ఒకరుగా గణుతికెక్కారు.

విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునిగా 30 సంవత్సరాలు, గవర్నరుగా 10 సంవత్సరాలు.

(మిగతాభాగం పేజీలో)

ఓట్ల వివరాలు

రాష్ట్రం	కాంగ్రెసు అభ్యర్థి	ప్రతిపక్ష అభ్యర్థి
మద్రాసు	54	169
ఆంధ్రప్రదేశ్	150	132
గుజరాత్	96	71
హర్యానా	36	43
ఒరిస్సా	29	105
నాగాలాండ్	40	—
కాశ్మీరు	62	9
మైసూరు	133	81
కేరళ	30	83
ఉత్తరప్రదేశ్	210	209
మహారాష్ట్ర	207	62
పంజాబ్	55	49
రాజస్థాన్	95	86
బీహార్	141	172
పశ్చిమ బెంగాల్	137	113

'జాతీయ ప్రభుత్వం' ప్రతిపాదనకు నిరసన

కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం, సైనిక తిరుగుబాటు గురించి మాట్లాడ్డం బాధ్యతారహితమని విమర్శ

న్యూఢిల్లీ, మే 9

కేంద్రంలో జాతీయ ప్రభుత్వాన్ని యేర్పాటు చేయాలంటూ, కొన్ని వర్గాలు చేస్తున్న ప్రతిపాదనను కాంగ్రెస్‌పార్టీ కేంద్ర కార్యవర్గం తిరస్కరిస్తూ తీర్మానించింది.

కేంద్రంలో జాతీయ ప్రభుత్వం లేదా ప్రతిపాదింపబడే ప్రభుత్వం అనే ప్రచారం వల్ల రాజ్యాంగానికే దెబ్బ తగులుతుంది కొందరికి కాంగ్రెస్ వ్యతిరేక వంట పట్టింది. ఆ వ్యతిరేకతతో వారు కాంగ్రెసేతర పైంది యే దైనా అభివృద్ధి కరమూ, ప్రజాస్వామికమే, నని భావిస్తారు అని యీ తీర్మానం విమర్శించింది.

కేంద్రంలో జాతీయ ప్రభుత్వం అనే నినాదం వాస్తవమేంటో స్పష్టమైన సంఖ్యాధిక్యత సంపాదించుకొనివున్న పార్టీపట్ల వారి అసహనాన్ని తెలియజేస్తుంది. విభిన్న సిద్ధాంతాలు విభిన్న అభిప్రాయాలుగల నానాపార్టీలు కలిసి యేర్పాటుచేసే ప్రభుత్వం పకడ్బందీగానీ, సుస్థిరంగాగానీవుండలేదు, కొద్దిమాసాల క్రిందనేజరిగిన ఎన్నికలో స్పష్టమైనమెజారిటీ సంపాదించుకున్న పార్టీ యితర పార్టీలతో కలిసి ప్రభుత్వం యేర్పాటు చేయాలో బోధపడదు అని యీ తీర్మానం వివరించింది.

బాధ్యతారహిత ప్రకటనలు

దేశంలో సైనిక పాలన యేర్పడుతుందంటూ కొందరు నాయకులు చేస్తున్న ప్రకటనలు దురదృష్టకరమనీ. బాధ్యతారహితమనీ యీ తీర్మానం నిరసించింది. మన సైన్యం దేశభక్తికలదీ: వారికి రాజ్యాంగంపట్ల, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వంపట్ల భక్తి ఏర్పడుతుంది. వక్రమైన పద్ధతులను అనుసరించినందువల్ల పాస్తు నియంత్రత్వ ధోరణులు అవిర్భవించిన అనేక ఉదాహరణలు ప్రపంచ చరిత్రలో వున్నవి. ఇలాంటి రాజ్యాంగ విముక్త, ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణుల్ని అరికట్టేందుకు ప్రజలు జాగరూకత వహించాలి. ఈ విషయంలో కాంగ్రెస్‌వారుల బాధ్యత చాలా కీలకమైంది అని యీ తీర్మానం చెప్పారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 9

ఈ రోజు విజయవాడలో ఉష్ణోగ్రత 106 డిగ్రీలు పారన్‌హీట్ వుంది

మంత్రి ఇద్దరు కాంగ్రెస్ ఎం.ఎల్.ఎల నిష్క్రమణ

పంజాబ్ శాసనసభలో

చండీగఢ్, మే 9

పంజాబ్ శాసనసభ కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో యిద్దరు సభ్యులు యీ రోజు ప్రభుత్వ ఎక్కువైన బక్కసంఘటనలో చేరిపోయారు.

రాష్ట్ర శాసన సభలో యిప్పుడు బక్క సంఘటన బలం స్పీకర్‌సు కలుపుకొని 60 కి పెరిగింది. రాష్ట్ర శాసన సభలో మొత్తం సభ్యుల సంఖ్య 104.

మార్క్సిస్టుపార్టీ కేరళ కార్యదర్శివర్గం

శ్రీ నంబూద్రిపాద్ తొలగింపు

తిరువనంతపురం, మే 7

మార్క్సిస్టు పార్టీ కేరళ రాష్ట్ర కార్యదర్శి వర్గాన్ని పునర్నిర్మించారు. ఇందులో ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ లేరు

మార్క్సిస్టు పార్టీ విధివాద మురా నాయకుడు. రవాణా శాఖ మంత్రి అయిన ఇంబిచ్చి బావా మాత్రం ఉన్నారు ఇతను గత మంగళ ముగ్గురు సభ్యుల పేర్లు ఇవి. ఇ. కె. నయనార్, (యం. పి), వి. వి. కున్హాంబు, పి గోవిందపిళ్ళే వీరికి ఇద్దరు శాసన సభ్యులు.

కాని రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర కార్యదర్శివర్గంలో లేకపోవటం ఇక్కడి అందరినీ ఆశ్చర్యపరిచినట్లు చేసింది

విశ్వభారతిలో రవీంద్రుని జన్మదినోత్సవం

శాంతినికేతన్, మే 9

నేడిక్కడ విశ్వభారతిలో గురుదేవ్ రవీంద్రనాథ్‌ఠాగూర్ జన్మదినోత్సవాన్ని భారీ ఎత్తున జరిపారు.

రవీంద్రుని పాటలు, రచనలను చదివే కార్యక్రమం జరిగింది.

ఉమ్మడి పథకాల్లో భారత-పాక్ దేశాల భాగస్వామ్యం

ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు ఉడ్సేసలహా

న్యూఢిల్లీ, మే 9

తమ బ్యాంకు డబ్బిచ్చే ఉమ్మడి పథకాలలో భారత పాకిస్తాన్ దేశాలు రెండూ భాగస్వామ్యం వహించితే, ఆ రెండుదేశాలూ అనేక ప్రయోజనాలు చేకూరుతాయి అని ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు జార్జి ఉడ్సే నేడిక్కడ జరిపిన ఒక పత్రికా గోష్ఠిలో తమ అభిప్రాయాలను సలహా యిచ్చారు.

తాని విషయం భారత పాకిస్తాన్ ప్రభుత్వాలతో సంప్రతించానని, అయితే సూక్ష్మవివరాలలో లోక్యం తీసుకోవాలనే ఉద్దేశం తనకు లేదని ఆయన చెప్పుకున్నారు.

భారత పాకిస్తాన్ దేశాలు సమీప ఉమ్మడి పథకాలు చేపట్టాలని మీ అభిప్రాయం అని ఒక విలేకరి ఆయనను ప్రశ్నించారు. అందుకాయన యిది మిశ్రమంగా ఎలాగ పథకాలని చెప్పలేక పోయారు.

ఫూలంగా చూస్తు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మధ్య ఉమ్మడి నీటిపథకం వంటి వాటిని దృష్టిలో పెట్టుకొని తానిసలహా యిస్తున్నానని ఆయన జవాబిచ్చారు.

ఎ. పి. టి. యు. సి. అధ్యక్షులు

కె. ఎల్. నరసింహం ఆకస్మిక మృతి

విజయవాడ, మే 9

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. యల్ నరసింహం గుండెపోటువల్ల గుంటూరులో నేటి సాయంత్రం 3½ గంటలకు ఆకస్మికంగా కన్నుమూశారు.

మార్క్సిస్టుపార్టీలో చేరారు.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సంతాపం

"కామ్రేడ్ కె యల్. నరసింహం మృతి వార్త సమ్మెల్ని దిగ్భ్రాంతుల్ని చేసింది. ఆంధ్ర కార్మికోద్యమం ఒక నిజాయితీ పరుడైన నాయకుణ్ణి కోల్పోయింది. ఆంధ్ర

ప్రముఖుల సంతాపాలు 6 వ పేజీలో

దీనికు నేటి ఉదయం విజయవాడనుంచి గుంటూరు వెళ్ళారు. గుండెపోటు రాగానే ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. ఆస్పత్రిలో చేర్చిన వెంటనే మృతిచెందారు.

కె. యల్. నరసింహం విద్యార్థి దశనుండి కమ్యూనిస్టుపార్టీ సభ్యులుగా వుండి. కాలేజీ విడిచిన వెంటనే పార్టీకి పూర్తికాలం పనిచేసే కార్యకర్తగా బాధ్యత స్వీకరించారు.

మొదటినుండి కార్మికరంగంలో కమ్యూనిస్టుపార్టీ తరపున బాధ్యతను నిర్వహిస్తూ వచ్చారు. ప్రథమంలో పార్టీ ఆదేశానుసారం రైల్వే కార్మికరంగంలో చిరకాలం పనిచేసి. కొంతకాలం ఎం. ఎస్. ఎఫ్. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

సమ్మెట 1948-52 డివిజన్ అనంతరం ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సమ్మెట, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా పని చేసి సమ్మెట అధ్యక్షులుగా ఎన్నికైనారు. ప్రస్తుతం ఆయన ఎపి టి.యు.సి అధ్యక్షులేగాక ఆం. ప్ర. బి. ఎస్. టి. డి. కం. సర్క్యులు యూనియన్ తదితర యూనియన్ లకుకూడా అధ్యక్షులుగా ఉన్నారు.

చాలాకాలం రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ సెక్రటేరియట్ సభ్యులుగా వున్నారు. కమ్యూనిస్టు పార్టీ చీలిన అనంతరం

భారత రేవు కార్మిక సంఘాలకు సి.ఐ.ఏ నిధులు

డాలర్లు వెదజల్లుతున్న అమెరికా గూఢచారిశాఖ నిజస్వరూపం

న్యూయార్కు, మే 9

భారత దేశంలోని రేవు కార్మికుల సంఘాలకు అమెరికా గూఢచారిశాఖ నిధులు ముట్టుతున్నవని అమెరికా గూఢచారిశాఖ మాజీ ఉద్యోగి థామస్ బ్రాడెన్ వెల్లడించారు

అమెరికాలోని కార్మిక సంఘాలకు, "కాంగ్రెస్ ఎట్ కల్చరల్ ఫ్రీడమ్" "వరల్డ్ అసెంబ్లీ ఆఫ్ యూత్" అనే అంతరాష్ట్ర సంస్థలకు కూడా అమెరికా గూఢచారిశాఖ నిధులు అందజేయబడుతున్నాయని, ఈ సంస్థలపై అమెరికా గూఢచారిశాఖకు కంట్రోలు వర్తిస్తున్నదని ఆయన వివరించారు.

"కాంగ్రెస్ ఎట్ కల్చరల్ ఫ్రీడమ్" 'వరల్డ్ అసెంబ్లీ ఆఫ్ యూత్' సంస్థలకు భారతదేశంలో కూడా కలవన్న సంగతి, ఈ సంస్థలతో శ్రీ మురార్జీదేశాయి శ్రీ నిజలింగప్పలాంటి కేంద్ర మంత్రులు, ఇతర కాంగ్రెస్ నాయకులకు సంబంధాలు కలవన్న సంగతి తరచులకు విదితమే

అమెరికా అణోర్జాకర్మాగార నాయకులు తాము స్వయంగా 50 వేల డాలర్లు అందజేసినట్లు బ్రాడెన్ బయటపెట్టారు.

'ఎన్ కౌంటర్'తో స్టీఫెన్ స్పెండర్ తెగతెంపులు

న్యూయార్కు, మే 9

అమెరికా గూఢచారిశాఖ నిధులతో ప్రచురించబడుతున్న కల్చరల్ ఫ్రీడమ్ పత్రిక "ఎన్‌కౌంటర్"తో తనకుగల సంబంధాలన్నింటిని ప్రసిద్ధ ఆంగ్లకవి స్టీఫెన్‌స్పెండర్ తెగతెంపులు చేసుకున్నారు

ప్రధానమంత్రి

కరువు సహాయనిధికి విరాళ మివ్వండి

మందులు, దుస్తులు, టిన్నులలో నిలవచేసిన ఆహార పదార్థాలు మున్నగు వాటిని విరాళంగా ఇచ్చినట్లయితే అవి గమ్యస్థానానికి ఉచితంగా విమానంలో రవాణా చేయబడుతాయి.

ఇందుకు సంబంధించిన పూర్తివివరాలు రాష్ట్రాల రాజధాని నగరాలలోని ఇండియన్ ఎయిర్‌లైన్సు ఆఫీసులందు తెలుసుకోవచ్చు. తపాలా, రైల్వే ఆదాయపుపన్ను, కస్టమ్సు విషయాలలో రియాయతీలుకూడా వుంటాయి.

ప్రధానమంత్రి కరువు సహాయక క్యాబినెట్ సెక్రటేరియట్, రాష్ట్రపతి భవన్, న్యూఢిల్లీ.

శ్రద్ధాంజలి

కరుణామయి. దీనజన బాంధవ సత్యాన్ని ప్రదాయిని అని పేరుగాంచి అశేషమైన బంధుమిత్రులను, భర్తను ఆరుగురు కుమారులైనను, నలుగురు కుమార్తెలను కన్నబిడ్డలన్నమిన్నగామారుచూసే అమ్మలను ఆనాటి ముఖ్యాగారమూలో మంచి 10-5-1962 వ తేదీన 37 వ ఏటనే దివికేగిన దివ్య మూర్తి "మాతృశ్రీ" శ్రీమతి చుక్కపల్లి పుష్పరాంతాదేవికి

ఆదేను & ఎర్కింగ్ వారి కోరమండల్ సిరమిక్సు కంపెనీ, ఫీనిక్సులు - ఎ. గోపాలు

పుష్పాంజలి

దేవికి

శ్రీమతి సుందర పుష్పరాంతాదేవి
సుందర చంద్రమౌళేశ్వరరావు

బాష్పాంజలి

మా నాన్నను, మమ్మలను నిరంతర దుఃఖ కారణములో ముంచి అమర మాయ కెగిన అమృతమూర్తి మా అమ్మకు

ఆదుణా కృష్ణారావు.
విజయ కుమారి రాజా
తంత్రా బుచ్చిబాబు
రామలింగేశ్వర ప్రసాద్
నారాయణ ప్రసాద్
ఉమాదేవి
రమాదేవి
వీరభద్ర ప్రసాద్
ఉమాలక్ష్మి
సత్యనారాయణ ప్రసాద్

వ్యవసాయ కార్మికులారా! ఐక్యపోరాటాలకు సన్నద్ధంకండి!

లక్షలాది ఎకరాలబంజర్లను దున్నండి! దేశానికి ఆహారాన్ని అందించండి!

[ప్రదేశ్ వ్యవసాయ కార్మిక 8 వ మహాసభ - పెదవడ్లపూడి మే 13 14 తేదీలు]

విశాలాంధ్ర

ఆకాశవాణిపై కేంద్రం పెత్తనం

ఆకాశవాణి ద్వారా తమ అభిప్రాయాలు ప్రకటించుకునే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకున్నదంటూ కేంద్ర సమాచార మంత్రి షా ప్రకటించటం పైకిచూస్తే సమరసంగా ఉన్నట్లు కనిపించవచ్చు కాని, ఆకాశవాణి కార్యక్రమాలతో రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి అంటూ అదే ప్రకటనలో ఆయన తెలియచేయటం వాస్తవాలను మరుగుపరచటానికి మాత్రమే ఉద్దేశించబడ్డది.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు పెక్కు రాష్ట్రాలలో ఏర్పడిన నూతన పరిస్థితుల కనుగుణంగా ఆకాశవాణి నిర్వాహకులు తమ వైఖరిని మార్చుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వాలతో సహకరించటం వారు నేర్చుకోవాలి అట్టి సహకార ధోరణిని కలకత్తా ఆకాశవాణి డైరెక్టర్ ప్రదర్శించనందుననే ఈ సమస్యపై ఇంత రభస ప్రారంభమైంది ఇదీ అసలు విషయం ఈ విషయాన్ని కప్పిపుంచి రాష్ట్ర ప్రభుత్వాలదే నేరమైనట్లు షా మాట్లాడటం అనుచితం

మే దినోత్సవ సందర్భంలో పశ్చిమ బెంగాల్ కార్మిక శాఖా మంత్రి సుబోధ్ బెనర్జీ ఒక ప్రసంగం తయారు చేశారు. ఆ ప్రసంగంలో కొన్ని మార్పులు చేయాలని ఆకాశవాణి డైరెక్టరు కోరగా. సహజంగానే అందుకు రాష్ట్ర మంత్రి నిరాకరించారు. తన ప్రసంగాన్నే విరమించుకున్నారు

ఈ వివాదం పరిష్కారమయ్యే వరకూ, పశ్చిమ బెంగాల్ మంత్రులెవ్వరూ రేడియో ప్రసంగాలు చేయబోరని మంత్రివర్గం నిర్ణయించింది.

ఇక్కడ చర్చించవలసిన అంశాలు రెండు

ఒక ప్రసంగంలో ఒక అంశం ఉండతగునా, కూడదా అని నిర్ణయించవలసింది ఉద్యోగ బృందమా, మంత్రులా? ప్రజాభిప్రాయానికి ప్రాతినిధ్యం వహించేది మంత్రులుగాని, బురాక్రటిక్ ఉద్యోగులు కాదు కనుక ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం అంతిమ నిర్ణయాధికారం మంత్రులకు ఉండాలే కాని ఉద్యోగులకు కాదు ఇదిమొదటివిషయం

ఇక రెండో విషయం

ఆ ఉద్యోగి అభ్యంతర చెప్పిన అంశాలేమిటో పరిశీలిద్దాం:

"ఇరవయ్యేండ్ల కాంగ్రెసు దుష్పరిపాలనను అంతం చేసి, పశ్చిమబెంగాల్‌లో ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పడ్డది" అనే వాక్యానికి డైరెక్టరు అభ్యంతరం చెప్పాడు

ఒక పార్టీపై మరొక పార్టీ విమర్శచేయకూడదనే నియమావళికి ఈ వాక్యం విరుద్ధమట.

మాటవరసకు అవాదన అంగీకరించినా, గత ఇరవయ్యేళ్ళలో కాంగ్రెసుపార్టీని ప్రశంసిస్తూ, ఇతర పార్టీలను కించపరుస్తూ ఆకాశవాణి ఎన్నిసార్లు ప్రసంగాలు, వార్తలు, వ్యాఖ్యలు ప్రసారం చేయలేదు! అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎలా వచ్చింది.?

పై మాటలలో ఆ సలు దూషణ అంటూ లేదు. పశ్చిమ బెంగాల్ ప్రజానీకం, ఒక ప్రశాంత విప్లవాన్ని సాధించింది కాంగ్రెసు పాలన, దుష్పరిపాలనగా ఎంచబడ్డే ఆ పార్టీ అధికారాన్ని త్రోసిపుచ్చింది. ఈ వాస్తవాన్ని ప్రకటించటమే, పార్టీపై దూషణ ఎలా అవుతుంది.?

ఆకాశవాణి డైరెక్టరు అభ్యంతరం పెలిటుచ్చిన మరొక వాక్యం ఇది.

"ప్రస్తుతమున్న పెట్టుబడిదారీ వ్యవస్థలో, కార్మికులఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించటం సాధ్యంకాదు" అనేది ఆ వాక్యం. ఈ వాక్యం తిరుగుబాటును రెచ్చగొట్టేదిగా ఉందట.

కాంగ్రెసుపార్టీ సైతం, మాటల్లోనైనా సోషలిస్టు సమాజం కావాలనే అంటూ అదే ప్రకటనలో ఆయన తెలియచేయటం వాస్తవాలను మరుగుపరచటానికి మాత్రమే ఉద్దేశించబడ్డది.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు పెక్కు రాష్ట్రాలలో ఏర్పడిన నూతన పరిస్థితుల కనుగుణంగా ఆకాశవాణి నిర్వాహకులు తమ వైఖరిని మార్చుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వాలతో సహకరించటం వారు నేర్చుకోవాలి అట్టి సహకార ధోరణిని కలకత్తా ఆకాశవాణి డైరెక్టర్ ప్రదర్శించనందుననే ఈ సమస్యపై ఇంత రభస ప్రారంభమైంది ఇదీ అసలు విషయం ఈ విషయాన్ని కప్పిపుంచి రాష్ట్ర ప్రభుత్వాలదే నేరమైనట్లు షా మాట్లాడటం అనుచితం

కేంద్రమంత్రి షా నిజంగానే కేంద్రానికీ, కాంగ్రెసేతర రాష్ట్రాలకు సత్సంబంధాలు నెలకొల్పాలని వాంఛిస్తున్నట్లయితే, మొదటిమెట్టుగా ఆయన చేయవలసిన పని, కలకత్తా ఆకాశవాణి డైరెక్టరును మందలించటం మంత్రుల ప్రసంగాలను కత్తిరించే అధికారం ఉద్యోగులకు లేదు అని స్పష్టంచేయటం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు సమిష్టిచర్చలద్వారా రేడియో ప్రసంగాలపైన తదితర అంశాలపైన అంగీకృత నియమావళిని రూపొందించుకోవచ్చు మంచిదే. అందుకుతొలిచర్యగా, జరిగినపొరపాటుకు ఆదిపొరపాటేనని కేంద్రమంత్రి గుర్తిస్తే, సవరణలు జరగాలి.

ఇదేదో, కేంద్రానికి రాష్ట్రాలకు మాత్రమే సంబంధించిన అంశమైనట్లు, బహిరంగ వాగ్వాదాలు పనికిరావని ప్రత్యక్ష సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కేంద్ర మంత్రి షా ప్రకటించటం కూడా సరికాదు

ఇది కేవలం ఒక మంత్రి యొక్క, లేక మంత్రిమండలియొక్క ఆత్మగౌరవానికి మాత్రమే సంబంధించిన అంశం కాదు

కాంగ్రెసేతర మంత్రివర్గాలు ఎనిమిది రాష్ట్రాలలో పనిచేస్తున్న సందర్భంలో, బురాక్రటిక్ ఉద్యోగులు రాష్ట్రాలలోని మంత్రివర్గాలకు లోబడి పనిచేయవలెనని, తమ రక్షకులు కేంద్రంలో ఉన్నారనే ధీమాతో, అధికార దర్పాన్ని ప్రదర్శించరాదనీ, స్పష్టం కావలసి ఉంది

జాతీయ జనసంఘం జాతీయ సమితి చర్చల్లో వెల్లడైన ధోరణులు

భారతీయ జనసంఘం జాతీయ సమితి (ప్రతినిధిసభ) సమావేశం గతనెలలో న్యూఢిల్లీలో జరిగింది. గతనెల 23 వ తేదీ వరకు మూడు రోజులపాటు సమావేశం సాగింది. తమ వైఖరిని గురించి అమూలాగ్రంగా తీవ్రమైన చర్చలు సాగించారు. పార్టీలో ఆవిర్భవించిన ముఖ్యమైన ధోరణులపై దృష్టిని కేంద్రీకరించారు.

గత సార్వత్రిక ఎన్నికల పరిశీలనలో వివిధ రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలలో చేరాలా లేదా అనే సమస్యపై ఒక రోజంతా జరిగిన చర్చ సమావేశంలో ప్రాధాన్యత వహించింది. ఈ సమావేశంలో పైఅంశంపై మాత్రమే రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. జాతీయ సమితిలోని 51 మంది సభ్యులు పార్టీ నాయకత్వం ప్రవేశపెట్టిన ఈ తీర్మానంపై ప్రసంగించారు. ఎక్కువ మంది ఈ విషయాలలో పార్టీ నాయకత్వం చేబట్టిన వైఖరిని సమర్థించారు. పార్టీ నిష్క్రియాత్మకంగా ఉండాలని కొన్ని సవరణలు తీసుకవచ్చారు. అధికార తీర్మానాన్ని తోసివేయాలని ఇద్దరు వత్తిడికోరారు. ఈ తీర్మానం ద్వారా నాయకత్వం అమలు జరపడం కష్టమనే అభిప్రాయం కలిగిస్తున్న రీతిలో మొదటి రోజు ఉదయం చర్చలో అనిపించింది. అదే రోజు సాయంత్రం జరిగిన చర్చలో మహారాష్ట్ర నుంచి వచ్చిన మహిళా ప్రతినిధి అధికార తీర్మానాన్ని శక్తివంతంగానూ, ఇతరులను ఒప్పించేరీతిలోనూ బలపరుస్తూ ప్రసంగించారు. ఆమె పెట్టిన వాదనలకు హర్షధ్వానాలు కూడ లభించాయి. తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ రెండు ముఖ్యమైన సవరణలతో ఆ తీర్మానాన్ని ఏకగ్రీవంగా సమావేశం ఆమోదించింది. ఈ తీర్మానాన్ని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ ప్రతిపాదించారు.

నాగపూరు నిర్ణయం

ఈ సమావేశంలో సభ్యులు సలుప్రశ్నలు లేవనెత్తగా, వాటికిసమాధానాలు యివ్వడం కూడ జరిగింది. ఎన్నికలకు ముందు జరిగిన జాతీయ సమితి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పార్టీకార్యవర్గం అతిక్రమించడంలేదా? అని ఒకవైపున ప్రశ్నించారు. కమ్యూనిస్టులతో పొత్తుపెట్టుకోవడమని నాగపూరు సమావేశం నిర్ణయించింది. కమ్యూనిస్టులపట్ల పార్టీవైఖరిని చెప్పేటప్పుడు, పార్టీవిధానాన్ని ప్రాథమికంగా మార్చులేయలేదు అని మరొకవారు జాతీయ సమితి సమావేశాన్ని నిలదీసిన పార్టీ కార్యవర్గంపై లేదా? పార్టీ సూత్రాలను నిర్వచించి అధికారంకోసం దాసత్రయ పడటం కాదా? కమ్యూనిస్టుల విధానంలో పార్టీ కొట్టుకుపోకుండా ఉంటుందనే నమ్మకం ఏమిటి? అని ఆ సమావేశంలో ప్రశ్నించారు.

ఆగ్రహావేశాలైన కొందరు ప్రతినిధులు కాంగ్రెసునుంచి వచ్చిన తమకు బాటుదార్లు కూడ అనుమానించారు. ఉత్తర ప్రదేశ్ సంయుక్త విధాయక దళంలో జనసంఘం అన్ని పార్టీలకన్నా పెద్ద పార్టీ అయినప్పటికీ, నూతనంగా ఏర్పడిన జనకాంగ్రెసుకు మంత్రివర్గంలో ప్రథమ స్థానం యివ్వడానికి అంగీకరించి, జనసంఘం రెండవ స్థానాన్ని తీసుకున్నందుకు కొంత మంది అసహనాన్ని వ్యక్తం చేశారు ఢిల్లీలో మాదిరిగా ఇక్కడ కూడా మెజారిటీ పార్టీగా రూపొందేవరకు వేచి ఉండటం మంచిది కాదా? అని కొందరు ప్రశ్నించారు. ఈప్రశ్నలను, వీటికిసంబంధించిన ఇతరప్రశ్నలను పరిష్కరించటమంటే విధానాన్ని సమీక్షించే వారు లేనట్లేనని వారు వాదించారు.

శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ వైఖరి

భారతీయజనసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయసమర్పించిన నివేదికనను సరించి చూస్తే జాతీయ సమితిలోని పై ప్రశ్నలు వేసిన వర్గానికి శ్రీ ఉపాధ్యాయ పరోక్షంగా తోడ్పడు తున్నట్లు చెప్పవచ్చు వాస్తవంచెప్పాలంటే, ఉత్తర ప్రదేశ్, హర్యానాలలో కొందరు కాంగ్రెసు నుంచి వైదొలగి అయనకు సంతోషకరంగాలేదు. ఇతర రాష్ట్రాలలో కాంగ్రెసు పతనాన్ని వాంఛిస్తున్న రాజకీయపక్షాలను అయనవిమర్శించారు. ఈపరిణామాలోతనకు సట్లు జాను సంతోషకరంగా లేనని ఆయన చెప్పారు.

నూతన పరిస్థితి యేమిటి? అనే అంశంపై ప్రసంగం దృష్టిని కేంద్రీకరిస్తూ మరొక వైపున కొన్ని ప్రశ్నలను లేవనెత్తాయి. మహారాష్ట్రానికి చెందిన మహిళా ప్రతినిధి శ్రీమతి పరంజపే కొన్ని ప్రశ్నలు వేశారు. కమ్యూనిస్టులు మనల్ని మ్రింగివేస్తారని భీతితో నున్నామా? ఈ క్లిష్ట సమయంలో మనం ప్రభుత్వ నిర్వహణాధికార బాధ్యతలను స్వీకరించడానికి జంకుతున్నామని ప్రజలు తలంచరా? నేడు వారిని కింద పరిస్తే భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికలలోనైనా మనల్ని ప్రజలు బలపరుస్తారా? అని ఆమె ప్రశ్నలువేసి. జానే సమాధానాలు కూడా చెప్పారు. ఆమె సమాధానాలకు ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు.

నూతన పరిస్థితి

శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయ్ చర్చను ముగించేటప్పటికి పరిస్థితి మెరుగైంది. ప్రతినిధులు ప్రతిపాదించిన సవరణలు, విమర్శ మాత్రమే అయన ముట్టుకున్నాయి.

నేటి పరిస్థితిలో యేమైనా కొత్తదేమైనా ఉన్నదా అని శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నించుకొంటూ తన సహజ లక్షణంతో ప్రసంగించారు. ప్రజలు కాంగ్రెసు పార్టీని మైనారిటీగా తుడిచివేయడం, కాంగ్రెసు దుష్పరిపాలనను అంతం చేయడానికి తమకు సహకరించవలసిందిగా ప్రతిపక్షాన్ని కోరడం పరిస్థితిలోని కొత్తలక్షణం.

ప్రజలపై కాంగ్రెసు పాలనను తిరిగి నెలకొల్పడానికి మనం సాధనం కాదామా? మంత్రివర్గంలో మన ప్రధాన పాత్ర లేకుండా నామకః మన కోర్కాటు ప్రాతిపదికపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఇతరులు సంసిద్ధం కాని దశలో ప్రత్యేకించి ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసు పాలనను పునః ప్రతిష్ఠించడానికి మనం సాధనం కాదామా? ప్రతిపక్షాల మధ్యనున్న లేదాభిప్రాయాలను గురించి ప్రజలు అడుగా చెందకలేదు ప్రజానీకం తీవ్రతరమవుతున్న తమ దుర్భర స్థితినిగురించి తీవ్రంగా ఆలోచిస్తున్నారని శ్రీ వాజ్‌పాయ్ స్పష్టంగా పేర్కొన్నారు.

రాజకీయ అస్పృశ్యతకు తావులేదు

"రాజకీయాలలో అస్పృశ్యతకు తావు లేదు. ప్రతి ఒక్క పార్టీ మిత్రమవ ప్రభుత్వాలలో ఆవరణ యోగ్యమైన రీతిలో తన పాత్రను నిర్వహిస్తే, విడివాదానికి తట్టుబడకుండా ఉంటే, దేశ రాజకీయాలు నూతన దశను తీసుకుంటాయి."

పార్టీ నాయకత్వం సభ్యులలోని ఒక భాగం తనపై చేసిన విమర్శను ఎదుర్కొనడానికి సిద్ధపడిన అంశం కాంగ్రెసేతర పోరణిని పరిణతగా ముందుకు తీసుకుపోవడానికి గట్టి శౌర్యం కలిగించుకోవాలి తన పార్టీ ప్రజలలో ఏకాకి అయిపోతుందనే విషయం శ్రీ వాజ్‌పాయ్‌కు తెలుసు. అలా ప్రజల నాడిని శ్రీ వాజ్‌పాయ్ పసిగట్టగల జనబలంలో సందేహమేమీలేదు. వాస్తవాన్ని శ్రీ వాజ్‌పాయ్ స్పష్టంగా పేర్కొన్నారు.

సంఘటిత రాష్ట్రపార్టీలకు కార్యవర్గీయవర్గకు తోడ్పడతారు. ఆహార ధాన్యాల వ్యాపారంలో పాక్షికంగా ప్రభుత్వ వ్యాపారం ఉండాలని సంఘటిత మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వలయు ఉన్నతస్థాయి ప్రస్తావించడం జరిగింది. దీనిని పరిష్కరించుకుని కమ్యూనిస్టుల వలలో పడిపోకున్నారని విమర్శించారు, శ్రీ కృష్ణన్‌లాల్ ఈ విషయాలను తిరస్కరిస్తూ. మరి ఒక అయిదు ముందుకు వేసి. ప్రజలు, దేశం ఎదుర్కొంటున్న ఆహార సంక్షోభం లాంటి తక్షణ సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనే మార్గంలో ఒకవైపునుంచి మరొకవైపుకు మళ్ళడం అవసరమని స్పష్టీకరించారు.

ప్రభుత్వ వ్యాపారానికి తోడ్పాటు

సంఘటిత మంత్రివర్గ చర్యను సమర్థించి ప్రస్తావిస్తూ శ్రీ వాజ్‌పాయ్ ఇలా చెప్పారు: "ప్రజల కొన్ని అవసరాలకు సేవ్యత్వ విధానాన్ని మనం బలపరుస్తున్నామని తలంచడం తప్పు. ప్రభుత్వ వ్యాపారాన్ని మనం కొంతమేరకే బలపరుస్తున్నాం. ఆహార కార్పొరేషన్‌ను బలపరుస్తున్నాం, కార్పొరేషన్ ట్రాండీలు లేనిచోట్ల ట్రాండీలను స్థాపించాలని కోరుకున్నాం"

ఈ సందర్భంలో జనసంఘ ఆహార సమస్యపై ఆమోదించిన తీర్మానం గమనార్హం. ఇది కంట్రోళ్ళకు సేవ్యత్వ వ్యాపారానికి రాజీ మార్గాన్ని చేసిన ప్రయత్నమని చెప్పాలి.

ఆహార సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా కిస్తూరీ, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ మొదలగు ముఖ్య నగరాలను, కమ్యూనిస్టులు పేరు చేసి. వాటికి ధాన్యం సంబంధించి విషయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తీర్మానంలో సూచించారు. దిగుమతి చేసుకొన్న ధాన్యాన్ని. ఆహార కార్పొరేషన్ సేకరించే ధాన్యాన్ని పేదప్రజలకు చౌక ధాన్యం డిపోలద్వారా అందించాలని. జీతాలు పెంచడంద్వారా ధాన్యం రూపంలో డి. ఏ. చెల్లించాలనీ, పరిశలో తేడాను ప్రభుత్వము అయా ప్రైవేటుసంస్థల యజమానులు భరించాలనీతీర్మానం చెప్పారు. ధాన్యసేకరణలో ఆహార కార్పొరేషన్‌కు ప్రాముఖ్యత ఇస్తూనే. వ్యాపారులకు చెల్లుతగులకుండా వుండేందుకు కార్పొరేషన్ రైతులనుండి ఆహార ధాన్యాలు సేకరించకుండా వ్యాపారులనుండి సేకరించాలని వివరించింది.

ప్రజల జీవనానికి సంబంధించిన ముఖ్యమైన రంగాలలో పాక్షికంగా ప్రభుత్వ తోడ్పాటిస్తే జనసంఘం సర్వదా సిద్ధమని జనసంఘం నాయకులలో ఆనేకమంది చెప్పారు. ఈ వైఖరిని పార్టీ పురస్కరించడానికి పార్టీ పరిధిలోని అంశాలను ఇష్టపడటం లేదు. దీనిని అనుసరించడానికి పార్టీ పిలుపిచ్చిన సందర్భంలో శ్రీ వాజ్‌పాయ్ పైన చేసిన ప్రకటన నూతన ప్రాముఖ్యతను సంతరించుకున్నది.

ఏమైనప్పటికీ, కొన్నిచోట్ల పార్టీ నూతన విధానం ప్రతిఫలనను ఎదుర్కొనదని భ్రమపడ కర్కరలేదు. జన్య సంఘటనపై పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ అభిప్రాయాలు పైన పేర్కొనబడ్డాయి. మిత్రుల ప్రభుత్వాల ఏర్పాటుపై జనసంఘం అధ్యక్షులు శ్రీ బలరాజ్ మధోక్‌మాటాడుతూ, ఇది ఒక మూడు తున్నదశ అని, కొంతకాలం తరువాత ఒకే అభిప్రాయాలు కలిగిన వారంతా ఒకచోట చేరతారని అన్నారు. జనసంఘంకు దగ్గరగా ఉన్నది స్వతంత్రపార్టీ అని మాత్రమే అని శ్రీ మధోక్ అభిప్రాయం.

వాస్తవంలో కి ప్రముఖమైన భిన్న ధోరణులు గోచరించాయి. ప్రజలమధ్య పార్టీ ఏకాకి అయ్యే వాస్తవ్య ప్రయోజనాలను చూడగూడదని అందువలన అన్ని స్థాయిలలోనూ ఈ పరిస్థితిలో పార్టీ జోక్యం కల్పించుకొనిఅవసరమైతే కమ్యూనిస్టులతో కూడ చేతులు కలపాలని ఆలోచిస్తున్న శ్రీ వాజ్‌పాయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధోరణి ఒకటి.

కాంగ్రేసేతర ప్రభుత్వాల ఏర్పాటు పరిణామం ప్రజల మనస్సులలో జనించిన ఆశల పట్ల భయాందోళనలను వ్యక్తంచేస్తున్న శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ పోలీసుకోటి. దేశ రాజకీయ జీవితంలో పార్టీ ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకొని దేశాన్ని నడిపించాలనేది అయనవాద ఈ ధోరణి పార్టీని ఏకాకి చేసే ధోరణి అని వ్యాఖ్యానిస్తున్నారు.

కాంగ్రేసేతర ప్రభుత్వాల ఏర్పాటు తరువాతినన ప్రస్తుత పరిణామాలనుబట్టి ఉత్సాహకరంగా లేక, ఒకే మాదిరి అభిప్రాయాలు కలిగిన జనసంఘం, స్వతంత్ర పార్టీలు ప్రస్తుతానికి, ఒకటి కావాలని, దేశాన్ని పాలించడానికి మెజారిటీ సంపాదించాలని ఆశిస్తున్న శ్రీబలరాజ్ మధోక్ ప్రభృతి మూడవ ధోరణి.

శ్రీ మధోక్, శ్రీ వాజ్‌పాయ్ మధ్యనున్న వ్యక్తి.

జనసంఘం, స్వతంత్ర పార్టీలు ఐక్యంగా పని చేయాలని శ్రీ మధోక్ అభిప్రాయం, అరకంగా పనిచేయడంకన్నా క్రిందిస్థాయిలో ఐక్యంగా పనిచేయడం ముఖ్యమని ఉపాధ్యాయ అభిప్రాయం.

చివరికి పార్టీలో నెలకొన్న మూడు ధోరణులలో, ప్రస్తుతానికి ప్రస్తుత పరిస్థితిని కొనసాగించాలంటున్న శ్రీ వాజ్‌పాయ్ ఆవరణయోగ్య విధానం, లేదా శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ అనుసరించే ఆర్.యస్.యస్. మూల విధానం లేదా శ్రీ మధోక్ అనుసరించే స్వతంత్రపార్టీ అనుకూల విధానం వీటిలో ఏది నెగ్గుతుందో చూడవలసి ఉంది.

ఈ దేశాన్ని అన్ని పార్టీలకు రాజకీయం గానూ, నిర్మాణ రీత్యానూ క్లిష్ట సంవత్సరం అలానే జనసంఘానికికూడ పెరిగిన వాస్తవములుజరిపి సంఘటితపరచుకోవడానికి ఈ దేశాన్ని కృషి చేయాలని పార్టీ నిర్ణయించింది. జిల్లా స్థాయిలోకూడ విస్తృతమైన రాజకీయ చర్చలను సాగించాలని నిర్ణయించారు.

అలాంటి అంతర్గతపార్టీ చర్చలు, ఆహారకార్యక్రమ, మూల విధానానికి సంబంధించి రెండు ధోరణులకు అవకాశాన్ని కల్పిస్తాయి. శ్రీ ఉపాధ్యాయ ప్రాతినిధ్యం వహిస్తున్న మూల విధాన ధోరణి జనసంఘ సరించి, అన్ని స్థాయిలలోనూ పార్టీకి పునాది సంస్థగా ఈనాటికీ వ్యవహరిస్తున్న ఆర్.యస్.యస్. మాదిరిగా ఉత్కృష్టంద్వారా తనంతట తాను బలపడాలని కోరుకుని ఆశిస్తున్నారు. అయితే గత ఎన్నికలలో జనసంఘం బలపరుచుకుని ఆర్.యస్.యస్. అధికత్వాన్ని మించి పెరిగిందని పార్టీలోని అందరూ అంగీకరిస్తున్నారు. పార్టీలోని రెండవపక్ష బలపరుచుకుని. స్థానాన్ని బలవత్తరం చేసుకోవాలని శ్రీ వాజ్‌పాయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆవరణాత్మక విధానానికి సంబంధించినవాయ తలంచుకున్నారు.

మరుగుపర్చరాని వాస్తవం

సంయుక్త సోషలిస్టు పార్టీ పట్ల జనసంఘానికి దోస్తీ ఇటీవల తొలగిపోవడం, ఆ పార్టీలో ఒక ముఖ్యమైన పరిణామం, కొద్ది కాలంలో ఐక్యసంఘటన ప్రభుత్వాలు ఏర్పాటు కొంత చేసిపుచ్చాలని దా. లోహియా చేసిన అభ్యర్థనను మొదట్లో తిరస్కరించారు. కొందరు సోషలిస్టు నాయకులు, ప్రత్యేకించి ఐక్యసంఘటన ప్రభుత్వాలపై చేసిన తీర్మానంలో ఈ అంశాన్ని జనసంఘ నాయకులు పరుగుపరచలేదు.

ఐక్యసంఘటన మంత్రివర్గ తక్షణ సమస్యలలో గోవధ నిషేధాన్నిమాత్ర చేర్చాలని ఒక ప్రతినిధి ప్రతిపాదించిన సవరణను నాయకత్వం అంగీకరించకపోవడంతీవ్రత కలిగించే అంశం. కాని, దాన్ని తిరస్కరించడంమాత్ర జరగలేదు. అనేక మంత్రులకు పంపిన సవరణలతోపాటు, ఈ సవరణ కూడ పంపాలని, వాటిని అమలు జరపడానికి మార్గాన్ని అన్వేషించాలని నిర్ణయించారు. అని నూతన పరిస్థితికి సంబంధించిన అంశాలు.

జనసంఘం తన జీవితంలో ఒక మలుపును చేరుకున్నది. నేటి భారతదేశంలోని రాజకీయ పరిస్థితిలో అన్ని పార్టీలలోనూ పరివాద పద్ధతులు గతించిపోతున్నాయి. ఉత్తర భారతదేశంలో బలంగావున్న జనసంఘం తన సభ్యులతో ఎలా వ్యవహరిస్తూన్నదో పరిశీలించాం. జనసంఘం రాజకీయాలలోని నూతనాంశాలను భారతదేశంలో ఏ రాజకీయ అభిప్రాయానికైనదేనివార్తైనా విస్మరించడం కష్టం.

—మెయిన్ స్ట్రీం సౌజన్యంతో

జెక్, భారత వాణిజ్య సంబంధాలు బాగా పెంపొందాయని జెక్ రాయబారి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 8

ఆర్థిక, వాణిజ్య రంగాల్లో జెక్, భారత సంబంధాలు బాగా పెంపొందాయనీ, ఫలితంగా ఉభయ దేశాల ప్రజల పరస్పరం సుదీర్ఘసన్నిహితమయ్యారనీ. జెక్ రాయబారి జరోస్లావ్ కోహౌట్ నేడు చెప్పారు.

యుద్ధానికి పూర్వకంటె పన దేశంలో యిప్పుడు పారిశ్రామిక ఉత్పత్తి పది రెట్లు పెరిగిందనీ, భారత దేశ పారిశ్రామిక కార్యక్రమ అవసరాలను తమ దేశం విజయవంతంగా తీరుస్తోందనీ, భారత దేశంలో కొన్ని కీలక పరిశ్రమలను నెలకొల్పతంలో సహాయ పడగలిగామనీ జెకోస్లావేకియా 22 వ జాతీయ దినోత్సవ సందర్భంగా జరిగిన సత్కారోత్సవాలలో కోహౌట్ చెప్పారు.

భారత - జెకోస్లావేకియాల మధ్య ఆర్థిక సహకారం నెరపడానికి నెలకొల్పిన సంయుక్త కమిటీ రెండవ సమావేశం వచ్చే నెలలో జరుగుతుందని అన్నారు. జనవరిలో జరిగిన తొలి సమావేశ ఫలితాలను ఉభయులు ప్రశంసించారని కూడా ఆయన చెప్పారు.

భారతదేశంలో వివిధ పారిశ్రామిక యంత్రాల నిర్మాణానికి జెకోస్లావేకియా రు. 100 కోట్లు రుణం మంజూరు చేసిందనీ, అంతేకాకుండా భారతదేశ సంప్రదాయ వస్తువుల ఎగుమతులను, పారిశ్రామిక వస్తువులను జెకోస్లావేకియాలో స్థిరమైన మార్కెటు కలదనీ చెప్పారు.

తమ దేశంలో సాధించిన విజయాల ఫలితంగా వర్తమాన దశాబ్దాలలో సహకారాన్ని పటిష్టపరచడం చేసుకోడానికి అనుకూలమైన పరిస్థితులనృష్టించబడ్డాయనికూడా చెప్పారు.

పదేళ్ళ సంవత్సరప్రణాళిక (1966-70)లో జెకోస్లావేకియా జాతీయాదాయం 25 శాతం పెరుగుతుందని అన్నారు.

పరిహాలనా సంస్కరణల కమిషన్ సిఫార్సులపై చర్చ

ప్రణాళికా సంఘ సభ్యుల నియామకంపై

న్యూఢిల్లీ, మే 8

భవిష్యత్తులో ప్రణాళికా సంఘంలో ఎవర్ని నియమించాలనే అంశంపై పరిపాలనా సంస్కరణల కమిషన్ చేసిన సిఫార్సులపైన తన మంత్రివర్గంలోని కొంతమంది సభ్యులతో ప్రధాని ఇందిరాగాంధి నేడు సమావేశం జరిగారు.

సమావేశానికి డిప్యూటీ ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయి, ప్రణాళికామంత్రి అశోక్ మెహతా హాజరయ్యారు.

ఏడుగురు సభ్యులతో ప్రణాళికా సంఘాన్నిఏర్పరచాలనిపరిపాలనా సంస్కరణల కమిషన్ ప్రతిపాదించింది. వారిలో మంత్రివర్గ సభ్యులు ఎవరూ లేరు. కమిషన్ నిర్వహించే కార్యక్రమంతో ప్రధానిసమన్వయ సంబంధాలు పుంచుకోవాలని కూడా సిఫార్సు చేసింది.

వర్షాలు లాంఛన ప్రాయంగా జరిగాయి. సంస్కరణల కమిషన్ విమర్శపై ప్రభుత్వం ఒక అభిప్రాయానికి రావడానికి యింకా మరి కొన్ని రోజులు పడుతుంది.

అమెరికా గూఢచారి విమానాలపై రష్యా నిఘా

మాస్కో, మే 8

సోవియట్ సరిహద్దులలో ఎగురుతున్న అమెరికా గూఢచారి విమానాలపై తమ రాడార్ యంత్రాలు నిఘా వుంచాయని సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా నేడు వెల్లడించింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం అంతమయిన దినం 22వ వార్షికోత్సవ సందర్భంలో ఇజ్వెస్తియా ప్రకటించిన వ్యాసం సోవియట్ సరిహద్దులపై ఎగిరిన ఒక అమెరికా విమానం ఉదంతం ఉటంకించింది. ఈ విమానం సోవియట్‌లోని విమానకేంద్రం మధ్య జరిగే రేడియో సంభాషణలను వినడానికి సాధ్యమయిన కొన్ని ఛాయా చిత్రాలను తీయడానికి ప్రయత్నించిందని ఈవార్తాపత్రిక పేర్కొంది.

"ఈ విమానాలు ఎక్కడెక్కడ ఎగిరేవీ అని ఏ సమయానా విమానాలయిందీ వాటి సంకేతాలు మొదలగు విషయాలనేం మాకు తెలుసు" అని ఈ వ్యాసకర్త చెప్పాడు.

1960 లో సోవియట్ కాల్చిన తొలి అమెరికన్ గూఢచారి విమానాల సంగతిని ఈ ఇందులో ప్రస్తావించలేదు.

గ్రీసు సైనిక నియంతల కొత్త రాజ్యాంగం

ఏథెన్స్, మే 8

గ్రీసుకు ఒక కొత్త రాజ్యాంగాన్ని తయారుచేసి దాని పై జనాభిప్రాయసేకరణ జరుపుతామని ఇటీవల అధికారం హస్తగతం చేసుకొన్న సైనికాధికారుల ముఠా ప్రకటించింది.

ఈ రాజ్యాంగపరిషత్ ప్రకారం గ్రీకు పార్లమెంటు సభ్యుల సంఖ్యను 300 నుండి 150 కి తగ్గిస్తారు. ప్రభుత్వ కార్యనిర్వాహకాధికారాన్ని పటిష్టం చేయడానికి సైనిక ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలలో ఇవొకటి. వార్డుమెంబరు సభ్యులను కొన్ని అర్హతలు నిర్ణయిస్తారు. అవి వున్నవారే పోటీ చేయడానికి వీలుంటుంది. ఎన్నికల పద్ధతిలో కూడా మార్పు తెస్తున్నారు.

కేరళ ప్రభుత్వ పతనం; తదనంతరం విప్లవం

చైనా జోస్యం; మావో బొమ్మలకు గిరాకీ పెరుగుతున్నదని ప్రచారం

హాంకాంగ్, మే 9

కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వం విచ్ఛిన్నమవుతుందనీ. అప్పుడు కేంద్రం అక్కడ రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టినప్పటికీ విప్లవం వస్తుందనీ నవ చైనా వార్త సంస్థ జోస్యం చెప్పింది. దీన్ని పెకింగ్ రేడియో ప్రకటించింది.

"దాంగే ముఠాను పెంచి పోషిస్తున్న సోవియట్ పాలకవర్గ ముఠా నేడు భారత దేశంలో విప్లవాన్ని విచ్ఛిన్నం చేస్తున్నది" అని ఈ వార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

భారతదేశంలో బలప్రయోగంతో రాజకీయాధికారం హస్తగతం చేసుకోవలసిన అవసరము

విజయనగరంలో పంచదార బస్తా రు. 250 లట!

విజయనగరం, మే 8

విజయనగరంలో పంచదార, గోధుమపిండి, గోధుమలు ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. బస్తాకు కనీసం వంద రూపాయలు బ్లాక్‌మార్కెట్ జరుగుతూన్నా అధికారులుమౌనంగా ఉన్నారు.

వరుసగా కంట్రోల్‌ధరలు, బ్లాక్‌మార్కెట్ ధరలు యిలా వున్నాయి.

	కంట్రోల్	బ్లాక్
పంచదార	రు. 147	రు. 250
మైదా	రు. 77	రు. 140
గోధుమ	రు. 63	రు. 105

మైదాపిండి అమ్మే డీలర్సు పర్మిట్టు లాయిసెన్సు యిచ్చే సరుకులలో దుంపపిండి కలిపి అమ్ముతున్నారు. ఇదేమిటని అని అడుగగా శ్రీ వెంటపాటి రాధాకృష్ణయ్య అండ్ బ్రదర్సు వారు కలిపి సంగతి మాకు తెలియదని. ఫుడ్ కార్పొరేషన్‌వారు సరఫరా చేసినవి అదే విధంగా వున్నవని సమాధానం చెపుతున్నారు.

అదే విధంగా వ్రాసి యివ్వవలసిందిగా పైకోట్లు వారిని "విశాలాంధ్ర" విలేకరి అడుగగా వ్రాసియిచ్చుటకు నిరాకరించినారు. ఎందరో ఆహారయుద్ధైన పర్మిట్టుదారులు యీ విధంగా మోసపోతూ వున్నారు.

పర్మిట్లు యిచ్చిన వారం రోజుల వరకు డీలర్సు సరుకు యివ్వకుండా కాలయాపన చేస్తూ యీ కల్తీలు అయిన తరువాత సరుకును యిచ్చి పర్మిట్టు దారులను మోసం చేస్తున్నారు. గాన ఫుడ్ కార్పొరేషన్ వారు హెల్తు డిపార్టుమెంటు శ్రద్ధ వహించవలసిన అవసరం ఎంతైనా వున్నది. (వి. వి.)

రసాయనాల మంత్రికి ఆయుర్వేద వైద్యుల విజ్ఞప్తి పత్రం

విజయవాడ, మే 7

ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద ఫార్మశీల సంఘంవారు కేంద్ర ప్రభుత్వ రసాయన ఇంధనశాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య గారికి రసాయనాల సరఫరా గురించి ఇటీవల ఒక విజ్ఞప్తి పత్రాన్నిచ్చారు.

ఆయుర్వేద ఔషధాల తయారీకి అవసరమైన బంగారం, పాదరసం, తాళకం, మొదలుగా గల ద్రవ్యాలు సరఫరా సరిగా ఆయుర్వేద ఫార్మశీలకు అందుట కష్టముగా వున్నదని ఆంధ్ర ప్రభుత్వంచే ఆమోదింపబడిన సుమారు 200 ఆయుర్వేద ఔషధ తయారీ సంస్థలు కలవని, వీరందరికి తగు సహాయం చేసి వృత్తి రక్షణ కల్పింపవలసినదిగా, మెమోరాండములో కోరబడినది.

మెమోరాండమునకు సమాధానము చెబుతూ తగిన సహాయము తప్పక చేయగలమని మంత్రి వాగ్దానము చేసినారు.

ప్రతినిధివర్గానికి కేంద్ర ప్రభుత్వము తదాయుర్వేద కమిటీ సభ్యులు ఆయుర్వేద ఆచార్య శ్రీ శిష్టా సుబ్రమణ్యశాస్త్రి నాయకత్వము వహించినారు. ప్రతినిధి వర్గములో ఆంధ్రప్రదేశ్ ఫార్మశీలసంఘ ప్రధాన కార్యదర్శి డా. కంభంమెట్టు విష్ణువర్ధనరావు, డా. గోరె కృష్ణమోహన్, డా. నీరిపురపు వేణు మాధవరావు, కవిరాజ్ మోహన ప్రభృతులుకూడా కలరు.

గ్రామీణ వైద్య శాలల నుండి బి క్లాస్ వైద్యుల తొలగింపు

నిలుపు చేయవలసినదిగా ఆయుర్వేద మండలి విజ్ఞప్తి

విజయవాడ, మే 8

జిల్లాపరిషత్తు, పంచాయతీ సమితుల ఆధ్వర్యమునగల గ్రామీణ వైద్యశాలలనుండి 'బి' క్లాసు ఆయుర్వేదవైద్యులను ఉద్యోగములనుండి తొలగింపవలసినదిగా ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను అనేక మంది వైద్యులు ఉద్యోగాలు కోల్పోయినారని ఇందువలన ఆయుర్వేదాభ్యున్నతికి ప్రతిబంధకమై, ఆయుర్వేద వైద్యులకుమరిన అందోళన పెచ్చరిలితున్నదని ఈ ఉత్తర్వును తక్షణం ఉపసంహరించ వలసినదనీ ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి తరపున అధ్యక్షులు పండిత. వి. టి. వి. రామానుస్వామి, డా॥ ప్రకాశపంద్ర శతపథిగాన్లు ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఆయుర్వేదశాఖ స్పెషలాఫీసరు శ్రీ జి. హనుమంతరెడ్డిగారలు కలుసుకొని అభ్యర్థించారు. కళాశాలలో చదివి గవర్నమెంటుచే గుర్తింపబడిన పట్టములు పొందిన వారిని ఉద్యోగములనుండి తీసివేయడం జరుగదని. అట్టులైన ఇతర వైద్యుల విషయంకూడ అట్లనే జరుగుతుందా చూస్తామని మంత్రి, స్పెషలాఫీసరు అన్నారు.

ప్రైవేటు కళాశాలలో చదివిన వారికి తగిన స్వల్పకాలిక శిక్షణంచిచ్చి "ఎ" క్లాసులో అర్హతలు చేకూర్చుటలోచిత్తన్నామనిఅన్నారు.

బోవ వ్యాధిపై గోష్ఠి

విజయవాడ, మే 8

అకాడమీ ఆఫ్ ఆయుర్వేద సహకారంతో విజయవాడ మెడికల్ అసోసియేషన్‌వారు స్థానిక లేబరీ(క్లీనిక్) చికిత్సగూర్చి వైద్యుల గోష్ఠి జరిగినది. అనేకమంది వైద్యులు అందు పాల్గొనినారు. తమరాజ గూడూరి నమ్మకాయ శ్రీ ఎదరోగనిదాన చికిత్సలను గూర్చి ఉపన్యసించారు. డాక్టర్ ప్రకాశపంద్ర శతపథి సమక్షం నివారించ సాధ్యమేనని అభిప్రాయపడినారు. ఈ వ్యాధి తీవ్రమైనదనీ, మెదడుపై కష్టపెడుతూ మనిషిని పిచ్చివాడిని చేయగలదని తెలిపి ఆయుర్వేద శాస్త్ర చికిత్సా పద్ధతులు వివరించినారు. తెల్లవారు, గోమూత్రం, త్రికటుకం, శొంఠి, పిప్పళి, మిరియాలు) యీ వ్యాధిపుండు అత్యుత్తమ ఔషధములనీ, గానుగు, శొంఠి, బోరవరం, కరక్కాయ, దెప్పుతట్టా కు చాల ప్రయోజనకారియని చెప్పారు. డా॥ పద్మావతుల సరసింహాచార్యులు ప్రభృతులు ప్రసంగించారు.

అకాడమి రైతెర్వరు డా॥ నంబూరి హనుమంతరావు అధివందనములు తెలిపారు.

పరస్పర చర్చుల ద్వారానే వివాదాల పరిష్కారం

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ సిన్హా వివరణ

న్యూఢిల్లీ, మే 6

కేంద్రంతో వివాదాలు ఏర్పడకుండాయని తాను కాంక్షించటం లేదనీ, తలెత్తే వివాదాలను పరస్పర చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని బీహార్ అక్కడ విలేకరులకు ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా నేడిక్కడ చెప్పారు.

సమావేశాలద్వారా అనేక సమస్యలను పరిష్కరించవచ్చునన్నవి తన జీవితానుభవమనీ, కేంద్రంతో తమ సంబంధాలు చెడ్డగా లేవనీ ఆయన ప్రణాళికా సంఘ వారపత్రిక 'యోజన'కు ఇచ్చిన ఇంటర్వ్యూలోచెప్పారు.

చిన్న చిన్న మొత్తాలపై విభేదాలు పొడచూపునని, విస్తృత సమస్యలైననే విభేదాలు ఏర్పడతాయనీ, వాటినికూడా పరస్పర చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలన్నారు.

ప్రణాళికపట్ల తన వైఖరిని తెలుపమని అడిగిన ప్రశ్నకు శ్రీ సిన్హా సమాధానమిస్తూ మూడవ రాష్ట్రప్రభుత్వం ప్రధానంగా ఆహార సమస్యపై కేంద్రీకృతమై వున్నదనీ, అందువల్ల ప్రణాళిక, ద్రవ్య సమస్య, కేంద్ర రాష్ట్ర సంబంధాలవంటి ప్రాథమిక సమస్యలను గురించినాము ఆలోచించుట లేదన్నారు.

మరో నాలుగు సంవత్సరాలలో బీహార్ ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించేటట్లు చేయుటకు నిశ్చయించామనీ' అయితే విజయాలు వర్షాలమీద ఆధారపడి వుందన్నారు.

చండీఘర్ సమస్యపై మధ్యవర్తిత్వం పనికిరాదని హర్యానా ముఖ్యమంత్రి

చండీఘర్, మే 6

చండీఘర్ సమస్యపై ప్రధాన మంత్రి మధ్యవర్తిత్వాన్ని నిరాకరిస్తూ హరియానా ముఖ్యమంత్రి శ్రీ రావు బిరేంద్రసింగ్ నేడు కేంద్ర హోంమంత్రి శ్రీవై. బి. చవాన్‌కు వర్తమానం పంపినట్లు తెలుస్తున్నది.

పంజాబ్, హరియానా, హిమాచల్ ప్రదేశ్‌ల సరిహద్దు వివాదాల పరిష్కారానికి నిష్పాక్షిక కమిటీని నియమించాలని ఆయన డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది.

పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలు భౌగోళికంగా, సాంస్కృతికంగా హరియానాకు చెందినవని శ్రీ రావుబీరేంద్ర సింగ్ డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది.

చండీఘర్ సమస్యపై మధ్యవర్తిత్వాన్ని హర్యానా ఐక్యసంఘటన మంత్రివర్గం ఇటీవలకే త్రోసివుచ్చిన విషయం పాఠకులకు విదితమే.

మహాజన్ కమిషన్

తిరువనంతపురం, మే 7

కేరళ. మెహర్ సరిహద్దు సమస్యపై దర్యాప్తు జరిపేందుకు నియమించిన 'మహాజన్‌కమిషన్' కేరళలో ఎప్పుడు పర్యటిస్తుందో సమాచారం అందలేదని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ చెప్పారు.

కమిషన్‌కు ఎటువంటి మెమొరాండంను ప్రభుత్వం సమర్పించదని కమిషన్‌కు తెలియపర్చామనిఆయనపత్రికవారికిచెప్పారు.

భవిష్యత్తులో బహుమతులు తీసుకోను

శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

తిరువనంతపురం, మే 7

భవిష్యత్తులో తాను బహుమతులు స్వీకరించనని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ ప్రకటించారు.

ఇటీవల ఎర్నాకుళంలో పోటోగ్రాఫిక్ అసోసియేషన్ సభను ప్రారంభించినపుడు ఆయనకు బహూకరించిన కెమెరాను అమ్మి వేయగా కలుపుటకిని పంపారు.

బహుమతులు స్వీకరించవనే ప్రకటన పంత్రులందరికీ వర్తిస్తుందా అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఇది తన వ్యక్తిగత ప్రకటనమాత్రమేనని, బహుమతులు స్వీకరించటం సరియైన పనికాదన్నారు.

ఆంధ్రప్రదేశ్ నుండి కలకత్తా ప్రాంతానికి మామిడిపళ్లఎగుమతి

కలకత్తా, మే 8

ఇంగినపల్లి, సువర్ణరేఖ మొదలైన జాతిరకాలు పొందిన మామిడిపళ్ళరకాలు యీ యేడాది కలకత్తా మార్కెట్లలో యింకా ముమ్మరంగా దిగినవు కనపడుచు నగరంలోని దోకుకాల్లలోను, చిల్లర దుకాణాలలోను కూడా దక్షిణాది మామిడిపళ్ళరకాలు తక్కువగా కనిపించడమే కాకుండా, సరఫరా కూడా తక్కువగానున్నవి, ధరలు ఆకాశాన్నంటుచూడు ఉన్నాయి.

కలకత్తా ప్రజలకు ప్రీతికరమైన తమ రెండు రకాలు మామిడిపళ్ళు అగ్నేయ రైల్వే మెయిలు, ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్లద్వారా దక్షిణాదినుండి కలకత్తాకు వస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం, అలసుంద, కంటకావల్లి, దీపుపల్లి, కొత్తవలస, ఆనకాపల్లి, యెలమంచిలి, విజయవాడ, రాజమండ్రి మొదలైన స్టేషన్లనుండి సుదూరాలోని చలువల్వేలి, కోయంబత్తూరు యితర స్టేషన్లనుండి ఈ మామిడిపళ్ళు కలకత్తా మార్కెట్టుకు వస్తాయి.

దక్షిణాదినుండి క్రిందటి సంవత్సరం కన్నా ఈసారి కలకత్తాకు మామిడిపళ్ళ రవాణా తక్కువగావున్నట్లు, ఆలస్యంగా ప్రారంభమైనట్లు రైల్వే వర్గాలద్వారా తెలుస్తూంది. క్రిందటి సంవత్సరం మార్చి నెలలో 20,600 బుట్టలు రాగా, యా యేడు మార్చిలో యిందుమీంచి 16 కిలో గ్రాముల పెట్టెలు కూడా 12,100 బుట్టలు హౌరా స్టేషనుకు వచ్చాయి. గత యేడాది ఏప్రిల్‌నెలలో దినసరి 3,000 బుట్టలు హౌరాకు చేరగా, యీసారి ఏప్రిల్ నెలలో సంవత్సరి రోజుకు 2,400 బుట్టలే వచ్చాయి. అయినప్పటికి యీ నెలలోను, వచ్చే జూన్ నెలలోను క్రమేపి రవాణా పెరిగేటట్లు కనుపడుతున్నదని రైల్వే వర్గాల వారి భావన.

విజయవాడ, శ్రీ విద్యానికేతన్‌లో, నికేతన్ ప్రిన్సిపాల్ శ్రీ యస్. వి. యల్. నరసింహం ఆధ్యక్షతను దేశోద్ధారుని శత జయంతి సభ జరిగింది.

ఆటో టాక్సీలకు లైసెన్సులు

విజయవాడ, మే 8

మూడువత్సరాల ఆటో టాక్సీలకు లైసెన్సులు పొడిగించే సందర్భంలో పట్టణానికి 20 మైళ్లలోపు పరకే వెళ్ళాలనే ఆంక్షలు విధింపబడనీ, పోర్టు, పియర్, అంబాసిడర్ మొదలగు కార్లకు ఏ విధమైన సౌకర్యాలు కలుగజేస్తున్నారో వీటికి అవే సౌకర్యాలు కలుగజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ విజయవాడ మూడువత్సరాల ఆటో టాక్సీల యజమానులు ఈనెలలో తేదీన ఇక్కడ జరిగిన బహిరంగసభలో తీర్మానించారు.

సభకు శ్రీ సి. వి. యస్. కాపుకృష్ణ అధ్యక్షత వహించారు.

7మంది కూర్చోవడానికి వీలున్న ఈరకం ఆటో టాక్సీలు మధ్య తరగతి ప్రజలకు చాలా ఉపయోగపడుతున్నవని అందువల్ల వీటికి ప్రోత్సాహ మివ్వాలని అధ్యక్షులు తన ప్రసంగంలో వివరించారు.

66-67 లో ఎల్.ఐ.సి కొత్త వ్యాపారం

బొంబాయి, మే 8

దేశంలో ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వున్నప్పటికి 1966-67 సంవత్సరంలో జీవితబీమా కార్పొరేషన్ రు. 770 కోట్ల రూపాయలు విలువగల 14 లక్షల 11 వేల పాలసీలు జారీ చేసింనని, అయితే గత సంవత్సరం జరిగిన వ్యాపారం కన్న ఇది రు. 28 కోట్లు తక్కువ అని జీవిత బీమా కార్పొరేషన్ ప్రకటించింది.

కొత్త వ్యాపారంలో ఈసారిహౌత దక్షిణ మండలమే అగ్రస్థానం వహించింది. ఈ మండలంలో సమాదైన పాలసీల మొత్తం విలువ 211 కోట్ల 22 లక్షలు.

జనరల్ బీమా వ్యాపారంలో కూడా యల్. ఐ. సి. ముందడుగు వేసింది. 1965-66 లో ఈ వ్యాపారంలో ప్రీమియం రూపంలో మొత్తం 1 కోటి 71 లక్షలుకాగా, 1966-67లో 6 కోట్ల 33 లక్షలకు పెరిగింది.

కాని ఈ వ్యాపారంలో అధిక భాగం ప్రైవేటు కంపెనీల చేతుల్లోనే వుంది.

సామూహిక సత్యాగ్రహానికి విద్యుచ్ఛక్తి కార్మికుల నిర్ణయం

రాజమండ్రి డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా

రాజమండ్రి, మే 8

ఇటీవల విద్యుచ్ఛక్తి పనివారి సమ్మెలో పాల్గొన్నారనే కక్షతో రాజమండ్రి డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీయరు (ఆపరేషన్) తొలగించిన కార్మికులను యూనియన్ నాయకులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, పై అధికారుల ఉత్తర్వులు కూడ పిక్కరించి డివిజనల్ ఇంజనీయరు తిరిగి పనిలోకి చేర్చుకోవడానికి నిరాకరిస్తూవున్నందువల్ల ఈ నెల 12 వ తేదీన ఆయన ఆఫీసుముందు కార్మికులు సామూహిక సత్యాగ్రహం చేయడానికి నిర్ణయించారు.

ఏప్రిల్ 30 న తూర్పు గోదావరి జిల్లా విద్యుచ్ఛక్తి పనివారి యూనియన్ సర్వసభ్య సమావేశం రాష్ట్రీయ యూనియన్ అధ్యక్షులు శ్రీ రామదాసు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో ప్రధానంగా రివర్సల్, రిక్రూటింగ్ సుంకాలు పై దర్శ జరిపి పైర్యదయం చేయాలని, విద్యుచ్ఛక్తి కార్మికులు సమ్మెలో పాల్గొన్నందుకు ఎవరిపై నైతర్యదలు తీసుకోబోయేదీ, తొలగించినవారిని అందరినీ తిరిగి పనిలోకి చేర్చుకుంటామని ప్రభుత్వం లేఖద్వారా హామీ ఇచ్చిన విషయం విదితమే.

ఈ విషయంలోనేకాక సైకిల్ అలవెన్సు యస్. యం. ఆర్. కార్మికులకు ఇవ్వవలసిన అదనపు డి. ఎ. కొంతమంది ఓ.యస్. యస్. డబ్బు. సి. పనివారికి ఇవ్వవలసిన అడ్వాన్సు మొదలగు సమస్యల సందర్భంలోకూడా ఇంజనీయర్ ఉత్తర్వులను అమలు జరపడానికి నిరాకరిస్తూ కార్మిక వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్నారు. ఈ విషయాలు నన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఇక విజ్ఞప్తులతో ప్రయోజనంలేదని యూనియన్ పై నిర్ణయం చేసింది.

బీహారు క్షామ పీడితులకు సహాయం

శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య ప్రభృతుల విజ్ఞప్తి

విజయవాడ, మే 8

బీహారులో సుమారు 3 కోట్ల మంది ప్రజలు పెన్నడు కనివినీఎరుగని కరువుతో గురి అయ్యారనీ, ఈ పరిస్థితులలో ఆంధ్రప్రజలు అన్ని రాజకీయ పార్టీలు, పంచసేవకులు క్షామ పీడితులకు అన్ని రూపాలలోను సహాయం చేయవలసిన కార్యక్రమం చేయవలసిన యస్. యస్. నాయకులు శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య, కృష్ణాజిల్లా ఎస్. యస్. పి. కార్యదర్శి ఎం. రామయ్య ప్రజాసోషలిస్టుపార్టీ కృష్ణజిల్లా కార్యదర్శి శ్రీ ఇ. కోటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

పని సరళంచేసే పేరుతో కార్మికుల జీతాల కోత

విజయవాడ, మే 8

దక్షిణ-మధ్య రైల్వే మజ్దూరు యూనియన్ విజయవాడ డివిజన్ కార్యదర్శి శ్రీ సి. హెచ్. శేషగిరిరావు ఇలాప్రకటిస్తున్నారు:

"రైల్వేబోర్డు పనిని సరళం చేసే పేరుతో ఏప్రిల్ 12వ తేదీన పంపిన ఉత్తర్వు పలితంగా సుమారు సాలు పనికాలం కొన్ని నిమిషాలు తగ్గింపవచ్చును. కాని దీనివల్ల కార్మికుల జీతాల కోతపడుతుంది. జీవనవ్యయమాధి పెరుగుదలకు అనుగుణంగా డి. ఏ.ను పెంచవలసినదిపోయి, ఈవిధంగా ప్రస్తుతం కార్మికులకిచ్చిన కొద్దిపాటి వేతనాలలోనే కోతపెట్టడం న్యాయంకాదు. రైల్వేబోర్డు వెంటనే ఈ ఉత్తర్వును ఉపసంహరించుకోవాలి.

'అక్టోబరు విప్లవం'పై

లెనిన్ రచనలు

విప్లవ పదజాలం	197 పే	1-20
శాంతియుత సహజీవనం	174 పే	0-90
సోషలిస్టు జాతీయ సంస్కృతి	95 పే	0-20
జాతులతుగల స్వయంనిర్ణయహక్కు	100 పే	0-20
రాజ్యాంగ యంత్రం విప్లవం	150 పే	0-35

పోస్టేజీ అదనం

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

ఏలూరురోడ్ - విజయవాడ - 2

విశాలాంధ్ర బుక్ హౌస్

సుల్తాన్‌బజారు - హైద్రాబాద్

ADMARK

శిశిలాంధ్ర మహిళాభ్యుదయం

'నాడైరీలోని ఒక పేజీ'

మానవుడు తనను నాగరికుడని భావిస్తాడు. రోజు రోజుకు నభ్యత కేసి పురోగమించుతున్నానని మురిసిపోతుంటాడు. తాను ఆర్జించుకున్నబౌతికవిలువలను చూచిగర్వంతో పిర్రవీగుతుంటాడు. జీవితాన్ని ఈ పడికట్టు రాళ్ళతోనే తూచి తీర్పు ఇస్తుంటాడు. కాని అతని మానసిక అనాగరికతను మాత్రం అతడు గమనించలేకపోతాడు. అతనిలోని క్రూరమృగాలకుండే ఘాతుక ప్రవృత్తిని తన సభ్యత మాటున దాచిపుచ్చుతాడు. తరచుగా 'మనవా!' అని మానవులను పలుకుతో పోల్చుటం జరుగుతుంది. మేధస్సు పని చేయని, విక్షణంచని మానవుని మాత్రమే పశువుతో పోల్చవచ్చు, కాని అనేక సందర్భాలలో మానవుణ పశువుతో పోల్చరాని హీనస్థితికి దిగజారిపోతాడు. ఇదంతా ఎందుకు జరుగుతోంది? వారు ఏర్పరచుకున్న వ్యవస్థవారిని పదభ్రష్టులను చేయటం మూలంగా కదా? బంధనాలలో ఉన్నవాడు ఒకనాటికి వాటిని త్రెంచి, బయట సరళాని కేప్రయత్నిస్తారనేవిషయాన్ని వసంత ఈరోజు సత్యమని రుజువుచేసింది.

వయసు వచ్చిన ప్రతిఆడపిల్లలాగానే వసంతకూడా తన జీవితాన్ని గురించి కలలు కంది, కవులభాషలో చెప్పాలంటే తనభర్త తనను ప్రేమించాలి, తాను ఆయనలోకరగిపోవాలి. కరత్కాలపు వెన్నెలలు ఎంత అందంగా ఉంటాయో అంత ఆనందంగా జీవితం ఉంటాయి. వసంత కోరుకు వెల్లివిరియాలి. జీవితగానంలో కోకిలగానం మధురంగా కర్ణపేయంగా ప్రతిధ్వనించాలి.

వసంత, ఒక్కడ్తే కన్నులలు కావివి. అవి ఎందరెందరో బాలికలుకనే మధుర స్వప్నాలు, ఈ స్వాప్నికజగత్తుకూ వాస్తవానికీ ఎంత వ్యత్యాసం?

ఎదురుచూచిన ఘటియ రానే వచ్చింది. బాజాలు మ్రోగుతున్నాయి సందిట్లో. పెండ్లి కూతురుగా తాను ముస్తాబు అవుతోంది. కాని అందరికళ్ళల్లోనూ వైరాగ్యం తాండవమాడుతోంది. ఆ వచ్చినవందిరి వెచ్చని నిట్టూర్పులతో వేడెక్కుతోంది ముహూర్తం తప్పకుండా మంగళసూత్రధారణ జరిగింది. ఏబది సంవత్సరాలు పైగావున్న పెండ్లి కుమారుడు మంగళసూత్రం కడుతూ వసంత అందం చూచి అదరిపడ్డాడు. వసంత కన్నీటిధారలు అపుకుంటూంది అతి కష్టంమీద. ఆమె కొయ్యబారిపోయింది. పెండ్లికుమారుని చూచి నాలుగన్నీ తిరుగుడుకు పోయ్యాయి. అయినా ఆమె నేర్పు చున్నదీ, విన్నదీ, కన్నదీ అంతా స్మరణకు తెచ్చుకుంది. అనుభారతీయ మహిళ, భర్తను దైవంగానూచూడు కోవాలి! అలా అనుకుని అడుగులో పెట్టబోతున్న శ్రీ అనురాగ, రాజేంద్రుడు సరిగోకుంది. అయితే ఆమె అంత రంగంలోని కల్లోల మంతా తెలియలి కలుగు దాటుకునుకుడులాఅయింది. కన్నీరు మున్నీరుగా తనను వీడిక్కొలుపిస్తే పుట్టింటి వారినీ అత్తింటివారినూ వీడి ఆయన వెంట వెళ్ళిపోయింది.

రోజూ పది గంటల వేళ్ళ అగుకి బీగం (తాళం)వేసుకుంటుంది. తాళంచాలం మనుష్యుల సంబంధాలను బీగం వేసిపోతుంది.

నడిచుంటిలో వచ్చు ప్రశ్నలు గల ఒకానొక మానవుని చేతిలో రోజూ యిలా బీగం పడేదే. ఆరోజు రెండు గంటలయ్యింది. మధ్యాహ్నం వాకిట్లో టాక్సీ ఆగిన చప్పుడు అయింది. వసంతకు భయమూ సంశయమూ ఆశ్చర్యమూకూడ కలిగాయి. ఎందుకోగాని గుండె వేగంగా కొట్టుకుంటోంది. తలుపు దగ్గర తాళం తీస్తున్న చప్పుడయింది. తలుపు తెరుచుకొంది. రోజూ తనతో మాట్లాడుతూన్న కళ్ళు తనను ఆహ్వానిస్తున్నాయి. ఆమె ఆ ఆహ్వానాన్ని తిరస్కరించలేకపోయింది. ఆమె వరాయి యువకునితో కలిసివెళుతోంది క్రొత్తగా. ఎక్కడికో? ఎందుకో? ఆమెకు తెలియదు. ఇన్నాళ్లుగా ఆమె గడచిన జీవితం ఆమెకు భయంకరంగా కన్పించింది. పది గంటలకు బీగం వేసే ఆ చేతులు ఇంత భయంకరంగా ఉన్నట్లు తాను ఇన్నాళ్లుగుర్తించలేదు. భూతకాలంలో ఆమెకు మృత్యువు సీకలు కన్పట్టాయి. ఆమె వణికిపోయింది. ఇంతలో భవిష్యత్తు ఆమె ముందు సాక్షాత్కరించింది. భయమూ సందేహమూ, అవమానమూ, నాశా, స్వార్థమూ, ద్రోహమూ అన్నింటినీ ఆవరణ చేసికొనివచ్చి తనను తన్నడమూ పెట్టుకూబెదరిస్తోంది. భవిష్యత్తుదాగా పరదాలమాటు నుండి ఒకనాడుఎంద రెండరో తనలాంటి అందమైన ఆరోగ్యవతులైన యువతుల తమ పాలిటోయిన నేత్రాలతో లజ్జాకరమైన వదనాంతో దీనంగా హీనంగా తనకేసి చూస్తున్నారు. కొందరు నీలి కెరటాలతో గర్జించే కడలిలోని అలలతో కలిసి సుప్త తీరుగుడూ కొట్టుకపోతున్నారు. మరి కొందరు మహానగరాలలోని మహా భవంతులలో నంతరాలని నక్షత్రుల మందకంటె హీనంగా దబ్బుకు అయ్యుకుపోతున్నారు. మరి కొందరు దుర్గంధ భూయిష్టమైన గుడిసెలయందు నిలబడి అర్ధరాత్రి వేళ ఎవరికొరకో నిరీక్షిస్తున్నారు. వస్త్రమాన్ని కాదగలళక్తి లేని ఆమె ఇవన్నీ చూస్తూ భయంకరంగా తెల్పున కేకవేసి పడిపోయింది. ఆమెవసంత, ఇదివరకిసంవత్సరాలుఇంతా నిండని వసంత.

ఆమె భర్త రోజులాగే అయిదు గంటలకు వస్తాడు. వసంత కొట్టిన బీగం అతని బాధ్యత సభ్యతనూ, మానసిక ప్రవర్తననూ అడపదడపనాన్ని 'ఛా' అని తిట్టుకు వేస్తుంది. "ఆడవి ఎంతైనా చేయగలదు" అనుకుంటూ పన్ను నూరతాడు అతడు. లోకం కథలు, కథలుగా వసంతను గురించి కొన్నాళ్ళు చెప్పుకుని సరిపోతుంది. మరి వసంత? ఆమెను చెరికి తెచ్చిన వర్తమానంలో వెన్నెలలు కాస్తాయా? కాయ చీకట్లు అలుముకొంటాయా? ఎవరు చెప్పగలరు?

సోవియట్ సాహిత్యం

[అక్టోబరు విప్లవానికి సంబంధించినది]

నా విశ్వవిద్యాలయాలు	యం. గోర్కీ	169 పే	1-70
కాలుతీరిన యోధుడు	ఓస్ట్రోవస్కీ	724 పే	8-50
బీళ్లు దున్నేరు	షోలోఖ్	495 పే	6-00
జీవన సమరం	పొలెవాయ్	340 పే	4-50

పోస్టేజీ అదనం

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

ఏలూరురోడ్ — విజయవాడ

విశాలాంధ్ర బుక్ హౌస్

సుల్తాన్ బజారు — హైద్రాబాద్

ADMARK

'కనకవల్లి'

వాన్ను మరి అయినప్పుడు తాను వదుపుతో లేకపు చింతపడుతుంది? వసంత చాలా చిత్రమైన మనిషి. పది గంటలకు తన ఇంటికి వచ్చే బీగంను గురించి ఆమె ఆలోచించేది కాదు. ఎన్నడూ ఆమె ఆవనీ తనపీ చూచుకునే లోపుగా వసంతం ఇపే గడచిపోయ్యింది. పదుగంటల తరువాత భర్తవచ్చేసాడు. అందరిలాగే ఆమె భర్తతో సంతోషంగా కాపురం చేస్తోంది. ఎప్పుడు చూచినా ఆమె ముఖం నవ్వులా కిలకిలా నవ్వుతూనే ఉంటుంది.

ఒకరోజు రాత్రి తొమ్మిది గంటల తరువాత సినిమాకు తీసికెళ్ళాడు. ఆమె భర్త ఆమెను బురఖాపేసుకోమన్నాడు ఆయన "బురకవాళ్ళనాబురఖాపెడుతుంటే వీరదెరగు తేని ముసుగుజెట్టుకుంటుంటారు. కాని ఆయన ఒప్పుకోలా. వసంత బురఖాపేసుకుంది, సినిమా చూచింది. ఒకరోజాడు అతనవాత ఎన్నో చాటులు చెప్పాడాయిది. రోజులు వారాలు నెలలు సంవత్సరాలు గడచాయి. పదిగంటలకు తలుపు బీగం పడుతూనే ఉంది. 6 గంటల తరువాత తెరచుకుంటూనే ఉంది.

వసంతభర్త వదుపులోని మూడుకుడాడు. రోకట్టాలు తెలిసినవాడు. భార్య మరణానంతరం అతనికి విమాహ ప్రవక్తి కావుంటానే ఎంతో తరు సమాధాన్ని వచ్చాయి. అనుకు అనుక దేర్చుకోగా మరణశయ్యమీదనున్నప్పుడే విమాహ ప్రవక్తి వసలు వచ్చాయి. తండ్రి కన్నుమూసుకోలేకపోతాడు. అయితే ఆమె అందాన్ని గురించిన మాటలు పని తాను వచ్చినపుడంటాలను త్రోసి రాని వసంతనే వివాహమాడితానికి ఒప్పుకున్నాడు. ఒక స్త్రీ అందం అనుభవించడం వరకు బాగానే ఉంటుంది. కాని వసంతను అందమూ తెచ్చిపెట్టిన అశాంతి లకు సంబంధించినంతవరకు ఆ అందంచాలా చిక్కు సమస్యగానే పరిణమించింది. ఎప్పుడు ఒక్కడ్తే ఉండకూడా ఆ అందానికి సంబంధించిన ఆలోచనలు తనను వీడబంలేదు, అందుకే ఆ అందాన్ని కారాగారవాసం చేయించాలనుకున్నాడు. వసంత తన భార్య. ఆమె మీద తనకు సర్వాధికారాలూ ఉన్నాయి. ఎవరు ఏమనుకున్న తనకు చింతలేదు. అందుకే తాను ఆమెను గడిలో ఉంచి నిర్బంధించాడు. ఒక విధంగా చూస్తే నిర్బంధన కూడా కాదు ఇది, వసంత దానినివ్యతిరేకించలేకపోయింది. వ్యతిరేకించ లేదు కాబట్టే వసంతమీద ఆయనకు సానుభూతి పెరిగింది, ఆయన ఏనాడు ఆమెను బుజ్జగిస్తూ మాటలాడి ఎరుగడు. ఆనేకంటే ఆమె ఆనుసంధానకొనివెళుగదంటే సరిపోతుందేమో.

అందరికీ స్వేచ్ఛకావాలి. స్వేచ్ఛగా ఆలోచించాలి, స్వేచ్ఛగా మాట్లాడుకోవాలి. స్వేచ్ఛగా ప్రేమించాలి. స్వేచ్ఛగా జీవించాలి. ప్రతిప్రాణికీ కావలసిన ఈ స్వేచ్ఛను మానవుడు ఎందుకు కోరుకోడు? పాయనం వస్తులూ ఎన్ని పెట్టినా సంజరంలోని చిలక ఎగిరిపోవటానికే ప్రయత్నిస్తుంది. ఆకాశ వీధిలో స్వేచ్ఛగా ఎగురుకూ పండ్లూ నులూ తింటూ, తన వారితో కిలకిలా నవ్వుతూ తిరిగేచిలుక స్వప్నంకోసం అల్లాడిపోతుంది తాను నివసించే బంగారు పంజరం వ్యర్థమనిపిస్తుంది భయంకరంగా కన్పట్టుతోంది. ఆ పంజరంనుండి బయటపడే ఆలోచన లోనే జీవిస్తుంది.

స్వేచ్ఛ అనే శబ్దానికి మ

రేడియో

గురువారం — మే 11
శక 1889 ★ వైశాఖ 21

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని, వెంకట్రావిస్వామి కీర్తనలు; 6.40 ఆం. వార్తలు; 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు రరలు; 6.55 విరామసంగీతం; 7.00 తె. వా; 7.15 వింజమూరి; 7.30 సంస్కృత పాఠము హై. రిలే; 7.45 సంగీత శకలం, దేశభక్తిగీతం; 8.00 ఆం. వా 8.15 హిం.వా; 8.30 టాక్కా సుబ్బారాయుడు: వీణ; ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; హై.రిలే; 1.00 టాక్కా సుబ్బారాయుడు: వీణ; 1.30 ఆం వా; 1.40 హిం వా; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 గ్రామలక్ష్మి; హై. రిలే; 6.00 ఆం.వా; 6.05 ప్రా. వా; 6.15 వాద్య బృందం. 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వంటవీనము; 7.00 తె. వా; 7.15 వెలుగుబాట; 7.30 చతురంగం; 7.45 రాగం, తానం, పల్లవి హై. రిలే; 8.30 వార్తలు; 8.40 చిత్రతరంగిణి. ఫిల్మ్ సంగీతం; 9.00 ఆం.వా; 9.15 వార్తలు 9.20 విరామసంగీతం; 9.30 ప్రకటింపబడును; 10.30 ఆం; వా; 10.35 జన గణమన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం - మంగళధ్వని; 6.10 భక్తిరంజని; విజయవాడ రిలే; 6.40 ఆం.వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్య గోష్ఠి; 7.00 తె. వా; 7.15 విజయవాడ వలె; 7.30 సంస్కృత పాఠము; 7.45 సుగంధసంగీత్; 8.00 ఆం. వా: 8.15 హిం. వా; 8.30 విజయవాడ వలె; 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 తె. వచ్చ; 1.30 ఆం, వా; 1.40 చిత్ర గీతము: 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన. తె. వచ్చ 2.30 ప్రసారసమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 గ్రామలక్ష్మి; 5.50 బాలవిహార్; 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా. ఉర్దూ; (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యవసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 వెలుగుబాట; విజయవాడ రిలే; 7.45 రాగం, తానం, పల్లవి; 8.30 వార్తలు; 8.40 లలిత సంగీతం; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం: డి. రిలే; 9.30 అఖిల భారత నాటకము (తెలుగు): 10.30 ఆం.వా; 10.35 హిం.వా; 1.40 వాతావరణసూచన, జనగణమన-సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు శనివారమువ్వు మాత్రం
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 10 40 వరకు

హైద్రాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 క్విజ్‌హుస్సేన్‌ఖాన్: సారంగి; 2.10 ఉ. వా; 2.20 పురాణి పాటలు; 2.30 వనజాఆవధన్; 2.50 లలిత సంగీతం ఉర్దూ; 3.00 ప్రసారసమాప్తి.

రాత్రి: 8.10 ప్రసంగం హిందీ; 8.15 చిత్రతరంగిణి; 8.45 నగరవాణి; 9.00 క్విజ్ హుస్సేన్‌ఖాన్: సారంగి ఎస్ ఎ. షుజాత్‌కర్; 9.15 ఉ.వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 ప్రసార సమాప్తి

సాయంత్రం 4.30 నుండి 6.40 వరకు 60.93 మీటర్లపై గూడా

సాయంత్రం: 5.30 ఆంగ్లం; 6.00 ఆం. వా; 6.15 ప్రాంతీయ కెయిగిగ్; 6.15 విరామ సంగీతం; 6.20 వాతావరణసూచన స్థానిక ప్రకటనలు: వాణిజ్యవార్తలు, కార్యక్రమ వివరణ; 6.45 సరస్వతి సంతానం: 7.00 తె. వా; 7.45 వాద్య సంగీతం; 7.30 గీతమాలిక; 8.15 ఆంజలి: 8.30 వార్తలు: 8.45 వాద్యసంగీతం: 9.00 ఆం. వా; 9.15 వార్తలు: 9.20 విరామ సంగీతం; 9.30 తమిళ శంకరాష్టకం: వీణ; 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

SOVIET TEXT BOOKS
SCIENCE & TECHNOLOGY

ONLY METRIC SYSTEM USED

Popular Prices

Most of them Prescribed or Recommended by the INDO-SOVIET Text Book Board

Theoretical Physics	Kompaneyets	pp 560	10-80
The Structure of Atoms and Molecules	Kondratyev	544	8-40
Hand book of Elementary Physics	Koshkin	214	4-25
Introduction to Physics	Kitaigorodsky	719	9-60
Theory of Elasticity	Filonenko - Borodich	378	7-20
Quantitative Analysis	Alexeyev	491	8-40
Organic Chemistry	Pavlov and Terentyev	592	8-40
Text book of General Chemistry	Nekrasov	480	7-20
Higher Mathematics	I. Suvorov	310	7-20
Problems in Mathematical Analysis	Demidovich	400	7-20
General Geology	Lange	300	5-40
Reclamative Social Science	Plyusnin	398	7-20
General Metallurgy	N. Sevryükov & others	545	7-00
Metallurgist's Hand book	A. Group of authors	224	6-50
Fundamentals of Electrical Engineering	M. Kuznetsov	460	7-20
Power Stations and Substations	L. Baptidanov & V. Tarasov	462	7-20
Mine Electrician	Y. Mikheyev & G. Fadbizovich	455	7-20
Materials for Eletrical Engineering	B. M. Tarayev	200	5-40
Electric Slag Welding	B. Paton	365	7-20
Heat Treatement of Metals	B. Zikharov	311	6-50
Heat Treatement	Kamenichny	276	3-60
Production of Ferro-Alloys	Piss	278	6-00
Open Hearth Practice	Bornatsky	340	7-20
Gas Welding & Cutting	Glizamenenko	430	7-20
Materials Handling Equipment	Rudenko	335	7-20
Building Construction Drawing	P. Barasukov	302	6-00
Conveyers and Related Equipment	V. Dzichkov & V. Spivakovsky	375	7-20
Structural Design of Sea Going Ships	N Barabanov	464	7-20
Marine Power Plant	P. Akimov	580	8-40
Marine Auxiliary Machinery and Systems	M Khetzurov	493	7-20
Mathematical Control Machines	A. Lasktov	380	7-20
Essentials of Crystallography	Y Flint	226	5-40
A Course of Mineralogy	A. Bstekhtin	643	9-60

POSTAGE EXTRA

Place your orders with
VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road Centre 11 Vijayawada-2
VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar, Hyderabad.

ADMARK

ఆర్.యం.యస్. విభాగంలో ఆంధ్రసర్కిల్‌కు అన్యాయం

పోస్టుమాస్టర్ జనరల్‌కు వేయిమంది ఉద్యోగులచే విజ్ఞప్తి పత్ర సమర్పణ

హైద్రాబాద్, మే 8

ఆంధ్ర సర్కిల్ ఆర్. యం. యస్, 3, 4 తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, ఆంధ్ర సర్కిల్‌కు జరుగుతున్న అన్యాయాన్ని, ఉద్యోగులు సమర్థవంతంగా ప్రజలకు సేవ చేయడానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను తెలియజేస్తూ, ఆంధ్ర సర్కిల్ ఆర్. యం. యస్. ఎంప్లాయీస్ యూనియన్ (3, 4 తరగతుల) కు చెందిన వేయిమంది ఉద్యోగులు సంతకంచేసిన విజ్ఞప్తి పత్రాన్ని సర్కిల్ కార్యదర్శి ఇక్కడ యూనియన్ బాధ్యులు ఇటీవల పోస్టుమాస్టర్ జనరల్‌కు అందజేశారు.

ఆర్. యం. యస్, కార్యాలయాలకు ఉద్దేశించిన భవనాల నిర్మాణంలోను, మేయిల్ కారియింగ్ నెట్‌వర్కును స్థాపించడంలోను, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణంలోను తపాలను ఒక రైలునుండి మరొక రైలుకు తీసుకోవడానికి ముఖ్యమైన జంక్షన్‌లలో మార్గాలు నిర్మించే విషయంలోనూ జరుగుతున్న అన్యాయాలను ఈ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

ఆంధ్ర తంతితపాలా సర్కిల్‌లోని ఆర్. యం. యస్. విభాగం అభివృద్ధికి తీసుకోవలసిన దర్యాప్తు విషయమై ఈ విషయంలో తంతితపాలాశాఖ డైరెక్టరు జనరల్ ఆంధ్ర సర్కిల్‌కు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దవలసిందిగా విజ్ఞప్తి పత్రంలో కోరారు.

ఐ. యల్. టి. డి. రాజమండ్రి బ్రాంచి నూతన కార్యవర్గం

రాజమండ్రి, మే 8

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి. డి, కంపెనీ వర్కర్స్ యూనియన్ రాజమండ్రి బ్రాంచి 7 వ వార్షిక మహాసభ 4 వ తేదీ మధ్యాహ్నం కంపెనీ గేటువద్ద శ్రీ సి, హెచ్. దేవదానం అధ్యక్షతను జరిగింది.

మహాసభను జాతీయసభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి ప్రారంభిస్తూ, ఈ ఏడువ మహాసభకు ఇంతవరకూ పనిచేస్తున్న కమిటీలో మెజారిటీ సభ్యులతో జరుపుకోవలసిన పరిస్థితులు ఏర్పడినందుకు బాధగానే ఉందన్నారు. రాష్ట్రీ వ్యాపితంగానూ, దేశవ్యాపితంగానూ మార్క్సిస్టుపార్టీ వారికి ట్రేడు యూనియన్‌లో మూడవ వంతు మాత్రమే బలంవున్నప్పటికీ కార్మికవర్గ ఐక్యతను ప్రధానంగా కాపాడుటయే ధ్యేయంగా పెట్టుకొని ఆపార్టీ వారినే ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా పెట్టుకొని, అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కుకూడా వారి పార్టీ నాయకుణ్ణే అధ్యక్షులుగా పెట్టుకొని ఐక్యతచెడిపోకుండా కాపాడుకుంటూవస్తున్నామన్నారు. ఈ బ్రాంచి యూనియన్ కమిటీలో తమకు మెజారిటీ లేదని కమిటీకి కూడా తెలియ చేయకుండానే శ్రీ బాలాజీ దాసు కడకరపత్రంగానీ, మీటింగ్ నోటీసుగానీ, లేకుండానే డేడీ 23.4.67 న ఒక మీటింగు పెట్టారన్నారు. ఈ మీటింగుకు ముందుగా ఐక్యతకోసం చేసిన ప్రయత్నాలన్నిటినీ శ్రీ దాసుపక్షం చేశారని, ఆపరిస్థితిలో గత్యంతరం లేక ఈ మహాసభను జరుపుకొంటున్నామనీ వివరించారు. కార్మికులు సమైక్యతతో తమ హక్కులకోసం క్రమశిక్షణతో కృషి చేయాలని అన్నారు.

శ్రీ దేవదానం మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలనుండి బ్రాంచి మహాసభ జరపకుండా ఆరు సంవత్సరాల జమా ఖర్చులు చెప్పకుండా యూనియన్ బ్రాంచి అధ్యక్షులు శ్రీ జి ఎస్. బాలాజీ దాసు అనుసరించిన విధానమును ఏ ఒక్కరూ హర్షించలేదని, అనేక సార్లు కమిటీ మీటింగులో ఈ విషయాలు ప్రస్తావనకు తేగా, శ్రీదాసు తమపై కక్షపట్టి కమిటీలో మెజారిటీ సభ్యులను తెలియకుండా యూనియన్ కార్యకలాపాలను ఒక గ్రూపు కార్యక్రమంగా నిర్వహించుకు పోతున్నారని ప్రవర్తకులపై పుతిరిగి విల్సన్ అన్నారు.

అనంతరం క్రింది నూతన కార్యవర్గం ఎన్నికయింది.

అధ్యక్షులు: శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి ఎం. ఎల్. సీ. ఉపాధ్యక్షులు శ్రీయుతులు సి. హెచ్. దేవదానం, జె. హనుమాన్, కార్యదర్శి శ్రీ కప్పల చిట్టి రాజు, సహాయ కార్యదర్శి శ్రీ ఆచారి, కోశాధికారి శ్రీ నాగళ్ళ రాజు మరి 27 గురు సభ్యులను ఎన్నుకొనిరి. మరి ముగ్గురు సభ్యులను కో ఆప్టు చేయడానికి తీర్మానించారు. (వి. వి)

భారతీ గానసభ సంగీతోత్సవం

విశాఖపట్నం, మే 8

విశాఖపట్నం లో ఈ నెల 3 వ తేదీనుండి 10 వ తేదీ వరకు టౌనులోని భారతీగాన సభ ఆవరణ జరిగే సంగీతోత్సవాలు 3 వ తేదీ సాయంత్రం హుజీ అప్పారావు జనరల్ శ్రీ డి.వి. నరసరాజుచే ప్రారంభింపబడినవి. ఈ సభకు జిల్లా కలెక్టరు అబిద్ హుస్సేన్ అధ్యక్షవహించారు. సైదాంతు న్యాయవాదులు డాక్టర్ శ్రీ అన్నవరపు పాషా ఉత్సవ సందేశను ఆవిష్కరించారు. సభ కార్యదర్శి శ్రీ శ్రీ జి. రామమూర్తి తన నివేదికలో అఖిలిండియా రేడియో విశాఖ కేంద్రం వారు యీ ఉత్సవ కార్యక్రమా లన్నిటినీ రికార్డు చేసి రిలే చేసి ప్రోత్సాహం యివ్వవలెనని విజ్ఞప్తి చేశారు.

సభాధ్యక్షులూ సభా ప్రారంభకులూ, సంగీత ఆవిష్కరణ కర్త తమ ప్రసంగాలలో యీనాడు గాయకులకు ప్రజలే పోషకులని వక్కాణించారు. (వి. వి)

రైళ్ల వేళల్లో మార్పులు

సూచనలు పంపవలసిందిగా శ్రీ కుమారన్

హైద్రాబాద్, మే 9

దక్షిణ మధ్యరైల్వే వేళల్లో మార్పును కోరే అన్ని ట్రేడ్ యూనియన్‌లు, రైతు సంఘాలు, పార్టీ కమిటీలు ఈ నెల 20 తేదీలోపుగా తమ క్రింది అడ్రసుకు వ్రాయండి. శ్రీ వి కె. కుమారన్ యం.పి; 4-విండ్‌సర్ ప్లేస్, న్యూఢిల్లీ-1

1967 అక్టోబరు 1 వ తేదీనుండి మార్పులనే రైల్వేటైంటేబుల్‌కు మార్పులను సూచిస్తూ రైల్వేమంత్రివర్గానికి మెమొరాండం పంచిబడుతుంది.

గుజరాత్ రాష్ట్రంలో లిగ్నైట్ నిక్షేపాలు

మద్రాసు మే 8

గుజరాత్ రాష్ట్రంలో కచ్ ప్రాంతంలో లిగ్నైట్ నిక్షేపాలున్నట్లు, భారత జనిజాల అభివృద్ధి కమిషన్ జరిపిన ప్రాథమిక పరిశీలనలో వెల్లడైంది. ఈ విషయాన్ని కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఉత్సవ పరీక్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఐసన్ హోవర్‌కు అస్వస్థత

వాషింగ్‌టన్, మే 7

అమెరికా మాజీ అధ్యక్షులు ఐసన్ హోవర్‌కు గత రాత్రి కలరా వ్యాధి సోకటంతో సైనిక హాస్పటల్‌లో చేర్చారు. ఐసన్ హోవర్ వయస్సు 76 సంవత్సరాలు.

అర్ధరాత్రి వాంతులు చేసుకోవటంతో ఆయనను హాస్పిటల్‌లో చేర్చారు.

1955 లో ఒకసారి, 65 లో ఒకసారి ఈయనకు గుండె జబ్బు వచ్చింది.

బ్రాందీ అని విషం త్రాగిన వ్యక్తి మృతి

విజయనగరం, మే 8

విజయనగరం ప్రకాశం వాడ్కు సమీపంలో "టింబర్‌లెలన్" అనే విషం సీసా దొరకగా, మే 2 వ తేదీన నలుగురు వ్యక్తులు దానిని బ్రాందీ అనుకుని త్రాగినారు. తరువాత స్పృహతప్పినందున ఆసుపత్రిలో చేర్చగా, కుమిలి అప్పలరాజు అనే వ్యక్తి మరణించాడు. మిగిలిన ముగ్గురు క్షేమంగా వున్నారు. అసుపత్రి డాక్టరు సిబ్బంది కూడా తీవ్రంగా కృషి చేసి వీరిని కాపాడినారు. (వి.వి)

వియత్నాం యుద్ధం పట్ల బ్రిటన్ వైఖరికి నిరసనగా లండన్‌లో ప్రదర్శన

లండన్, మే 7

వియత్నాం యుద్ధంపట్ల బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి నిరసనగా ప్రధాని హెరాల్డు విల్సన్ మే దినోత్సవం సందర్భంగా లీడ్స్ హాల్లో ప్రసంగిస్తూండగా సుమారు 200 మంది కేకలువేస్తూ, గేలిచేస్తూ ప్రదర్శనలు జరిపారు. (బ్రిటన్‌లో మే 1 తర్వాత వచ్చే ఆదివారం మేడే జరగుతుంది.)

కమ్యూనిస్టులకు విజయం లభించడానికి వీలుగా యుద్ధం దీర్ఘకాలం కొనసాగాలని మిలో కొంతమంది వాంఛిస్తున్నారని ప్రదర్శకులపై పుతిరిగి విల్సన్ అన్నారు.

శాంతి సాధన చాలాకష్టమని, నిరాశలు యివ్వడం సులువనీ ఆయన అన్నారు.

గుంటూరు మున్సిపల్ సెక్రటరీ ప్రభృతుల నిర్లక్ష్యం

గుంటూరు, మే 8

గత 8 మాసాల నుండి ఆసక్తిదాయకంగా వున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన 170 అంశాలను చర్చించడానికి మొన్న సాయంత్రం 4½ గంటలకు గుంటూరు మున్సిపల్ కౌన్సిల్ ఎస్పెషల్ సమావేశం జరిగింది. దీనికి క్రొత్తగా యెన్నికయిన 7 గురు సభ్యులు సహాలంతో హాజరయినారు. మున్సిపల్ సెక్రటరీ తదితర ఉద్యోగులు 4.50 గంటలవరకూ సమావేశానికి హాజరు కాలేదు.

అనంతరం చైర్మన్ ప్రతినిధి శ్రీ చావలి సూర్యనారాయణ అధ్యక్షతన సమావేశమైన ఎగ్జిక్యూటివ్ మున్సిపల్ ఆఫీసర్లు ప్రజాప్రతినిధులపట్ల ప్రదర్శించిన నిర్లక్ష్యవైఖరిని నిరసిస్తూ తీర్మానంచేసింది. అనంతరం సమావేశం వాయిదా పడింది.

చిలకలూరిపేట మే 8

స్థానిక సభ్యులను పరిష్కరించి కొనుటకు పట్టణ పురోభివృద్ధికి, ప్రజలలో సమైక్యతా భావమును పెంపొందించుటకు ఏప్రిల్ 30 న కొంతమంది ఉత్సాహమైన యువకులు సమావేశమై నేతాజీ యూత్ ఫెడరేషన్‌ను ఏర్పాటు చేశారు. సమావేశకర్తగా శ్రీ వెంకటేశ్వర్లు వ్యవహరించారు. శ్రీ పి. వెంకటేశ్వర్లు అధ్యక్షులుగా కార్యవర్గం ఎన్నికయింది.

బస్వాపురం గ్రామ రైతుసంఘ

బస్వాపురం, మే 8

నిజామాబాద్‌జిల్లా కామారెడ్డి తాలూకా బోమకొండల్లోని బస్వాపురం గ్రామములో ఇటీవల జరిగిన రైతుసంఘ సమావేశానికి శ్రీ పి. ఉమాశంకర్ అధ్యక్షత వహించారు. పట్టా కాని బందరు భూములను పట్టా చేయించుటకు, ఇతర గ్రామాల పరిస్థితులను చక్కచేయుటకు ఈ సభ తీర్మానించింది. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీకి ప్రధాన కార్యదర్శిగా శ్రీ యం. రాజిరెడ్డి అధ్యక్షులుగా శ్రీ గొరిగారి మల్లారెడ్డి (చిన్న), ఉపాధ్యక్షులుగా శ్రీ గొరిగారి శాల్‌రెడ్డి నియమితులైనారు.

క్రింది తీర్మానములు ఆమోదింపబడినవి.

1. మొత్తము బోమకొండ జాకులో చెరుకు తోటలకు ఎరువులు ఇవ్వడంలేదు. కావున ప్రజలు బాధపడుచున్నారు. చెరకు నష్టపడుతున్నవి. తగినంత ఎరువును సప్లయి చేయాలి.

2. గ్రామమునకు చెరువులను, అట్టి దానికి ఆలుగుమొత్తంపెంచి నీరుపెట్టుగా నిలువయుండడానికి ప్రయత్నింపవలెను.

3. బంజరు భూములు వెంటనే పంపిణీ చేయగలరు. గ్రామమునకు ఒకప్రైవేటు న్యూక్లియస్ యేర్పాటు చేయవలెను.

4. హరిజనులు యిళ్ళు కట్టుకొనుటకు స్థలములేక చాలా బాధ పడుచున్నారు. వారికి స్థలము చూపించి ఆర్థిక సహాయము చేయవలెను.

5. ఆదనపు భూమిపై పులరక్షు అయినది. కాబట్టి ఆ పట్టాము క్రింద పడుతున్న రైతులకు వాపస్ చేయవలెను.

మలకపల్లి వెనుకబడ్డ జాతుల హాస్టల్ వార్షికోత్సవం

భీమవరం, మే 8

పశ్చిమ గోదావరిజిల్లా మలకపల్లిలో శ్రీ రామరాజు భూషణ మెమోరియల్, వెనుకబడ్డ జాతుల బాలుర హాస్టలు బదస వార్షికోత్సవం జిల్లా సోషల్ వెల్‌ఫేరు ఆఫీసరు శ్రీ జి. వెంకట్రావయ్య అధ్యక్షతను జరుపబడింది. కార్యదర్శి శ్రీ దుక్కాన గంగరాజు నివేదిక సమర్పించారు. శ్రీ భళం తిరుపతిరాజు శ్రీ రామరాజుభూషణుని పై పాటను రచించి వర్ణించారు. శ్రీయుతులు పూసు మూడి నారాయణరాజు, యమ్. రామప్రభురాజు, ఏలూరి సత్యన్నారాయణరాజు, కేశిరాజు వెంకట నరసింహారావు, కె. బుచ్చిరాజు నాగరలు హాస్టల్ పురోభివృద్ధిని గూర్చి మాట్లాడారు. హాస్టలుకు వర్మ నెంటు గ్రాంటుల అవసరత, బిల్డింగు నిర్మాణము గురించి కార్యదర్శి వివరీకరించారు.

కృష్ణా జిల్లా చినఓగిరాల గ్రామంలో కృష్ణా, గుంటూరు జిల్లాల యువజన విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండే నిమిత్తం బాల్ బాడ్‌మింటన్. చెరుగుడు పోటీలు ది 26.5.67 నుండి నిర్వహించబడుతాయి.

ఈ పోటీలలో పాల్గొనదలచినవారు ది. 18.5.67 లోగా కార్యదర్శి సి. హెచ్. రామప్రహ్మం యువజన-విద్యార్థి సంఘం, చినఓగిరాల కృష్ణాజిల్లా అడ్రసు పూర్తి వివరములతో తమ దరఖాస్తులు పంపవచ్చును.

మద్రాస్-హౌరా ఎక్స్‌ప్రెస్ దుర్గ్-వాల్తేరు ప్యాసింజరు బళ్ళ వేళల్లో మార్పులు

కలకత్తా, మే 8

90 వౌను మద్రాసు - హౌరా ఎక్స్‌ప్రెస్ మరియు 417 అప్ దుర్గ్-వాల్తేరు ప్యాసింజరు బళ్ళ వేళలు 1967 మే 6 వ తేదీనుండి మార్చబడినట్లు అగ్నేయ రైల్వే ప్రజాసంబంధాల అధికారి తెలియ పరుస్తున్నారు.

పలానవరకు ప్రస్తుతం అమలులోవున్న సమయాలకే నడుస్తూ 90 వౌను మద్రాసు హౌరాఎక్స్‌ప్రెస్ పలాసస్టేషనుకు మధ్యాహ్నం 3 గం. 55 ని. లకు బదులుగా 13 ని. లు యిప్పటికన్న ముందుగా విడిచి. 4 గం. 40 ని. లకు బదులుగా సోంపేట స్టేషనుకు 4 గం. 27 ని. లకు చేరుతుంది. అటుపైన మార్పు ప్రస్తుత సమయానుసరంగానుంటుంది.

417 అప్‌దుర్గ్ - వాల్తేరు ప్యాసింజరు విజయనగరం వరకు ప్రస్తుత సమయాలకే నడిచి ప్రొద్దుట 9 గం. 35 ని. లకు బదులుగా 9 గం. 2 ని. లకు విజయనగరం చేరుతుంది. కోరుకొండ, అలమండ, కంటకాపల్లి, కొత్తవలస, పెందుర్తి మరియు సింహాచలం స్టేషన్లనుండి యివ్వబడే సమయాలకు 33 ని. లు ముందుగా చేరుతుంది. అటుపైన మార్పు ప్రస్తుత ప్రకారం నడపబడుతుంది

గుంటూరు ముస్లిం డెమొక్రటిక్ ఫోరం

గుంటూరు, మే 8

ఇటీవల గుంటూరులోని ముస్లిములు సయ్యద్ ఖాదర్ అధ్యక్షతన సమావేశమై ముస్లిం డెమొక్రాటిక్ ఫోరం అనే పేరుతో ఒక సంస్థను ఏర్పాటుచేశారు.

ఇందులో నియమావళి రూపొందించేందుకై శ్రీ సయ్యద్ సుహబూబ్ అర్జాజింగ్ సెక్రటరీగా ఒక శాశ్వతిక కమిటీని ఎన్నుకున్నారు.

సభలో శ్రీ షేక్ మస్తాన్, శ్రీ సుహబూబ్ ఖాన్, శ్రీ అబ్దుల్ కరీం, శ్రీ సయ్యద్ సుహబూబ్, శ్రీ యస్. ఇనయతుల్లాహ్ మాన్, శ్రీ ఆమనుల్లాగారలు ప్రసంగించారు.

క్షేమలు

మధ్యాంధ్రలో మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా నిర్మాణ ఆవశ్యకత

మకరాయా!

అనేక సంవత్సరముల నుండి పరిపాలనా సౌలభ్యం లేక ఆయా జిల్లాల నుండి వేరు చేయబడి విసరివేయబడిన తాలూకాలను విడదీసి కొన్ని ప్రత్యేక జిల్లాలను ఏర్పాటు చేయవలెనే ఉద్దేశ్యం ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పటినుండి ప్రసక్తి వస్తూనే ఉంది. కానీ ఇదమిత్థమని తేల్చివేసిన వారు లేరు. ప్రకాశం పంతులు హయాము నుండి ఇంతవరకు ఉన్న పరిపాలకులు ఇతర ప్రాంతాలలో పాటు కర్నూలు జిల్లాలోని మార్కాపురం, కంభంతాలూకా, నెల్లూరు జిల్లాలోని కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలు, గుంటూరు జిల్లాలోని పలనాడు, వినుకొండ ప్రాంతాలను చేరుచేసి కడపజిల్లాలోని జమ్మలమడుగు తాలూకాలోని పోరుమామిళ్ళ ప్రాంతమును నల్లమల కనుమలగు తూర్పు ప్రాంతాన్ని ప్రత్యేకించి జిల్లా చేయవలెనని వీటన్నిటికి మధ్య ప్రాంతపు కొత్తజిల్లా నేర్పరచవలసిన ఆవశ్యకత ఉన్నదని కొన్ని సభలలోను ఇతరత్రాను వాకౌటుల జరుగుతున్నది. కానీ యింత వరకు ఏలాటి నిర్ణయం గైకొనబడలేదు. జిల్లా ఏర్పాటు కేవలం పరిపాలనా సౌలభ్యమునకు రాజకీయాలను అంచనాటులో అన్ని ప్రాంతముల నుండి కొంత వ్యత్యాసముతో అయిన సమాన దూరము గలిగి ఉంటేనే ప్రజలకు మేలుచేసినట్లగును అనేవిధముగా ఏకకమవిభాగమునో కేంద్రముగా చేయుట సబబుకాదు. మరియు నరసరావుపేటకు 30 మైళ్ళ దూరములో గుంటూరు జిల్లా కేంద్రముగా ఉండగా నరసరావుపేటను కేంద్రంగాచేసి గిద్దలూరు తాలూకాలోని ఉయ్యాలవాడ, మాగుబూడు, కనిగిరి తాలూకాలోని ప్రాంతములకు జిల్లా కేంద్రమును 150 మైళ్ళకు పైగా చేయించుట పక్షపాతమే కాగలదు.

ఆర్థికంగా ఒకే స్థాయిలో ఉండి అందు బాటులో ఈ తలపెట్టిన జిల్లాలోని మారు మూల ప్రాంతమైన 70.80 మైళ్ళ దూర మయ్యే మార్కాపురం ప్రాంతములను వదిలించి కేంద్రంగా అన్నిటికి అనువైన ప్రదేశమును నిర్ణయించి నాగార్జున సాగర్ జిల్లా అనసీ, శ్రీశైలం జిల్లా అనసీ ఈ ప్రాంతములో విశేషమూ ప్రవహించే గుండ్లకమ్మనది పేర గుండ్లకమ్మ జిల్లా అనసీ ప్రజలకు పరిపాలకులకు సౌలభ్యంగా ఉండునట్లు చేయుట యోగ్యమైనది.

ఇక మార్కాపురం ఔచిత్యము ఎంత వరకు అని కూడా యోచించవలెను. తలపెట్టిన జిల్లా ఏ మారుమూల ప్రాంతమునకైనా 80 మైళ్ళకు మించదు. ఎట్టి పరిస్థితులలోను నీటి ఇబ్బందిలేదు. గుండ్లకమ్మ జీవనది. మైలు దూరములోనే మార్కాపురమునకు ఇరువైపులా ప్రవహించుచున్నది. జిల్లా కార్యాలయములు నెలకొల్పుటకు గృహ వసతులు వగైరా కలవు. రైల్వే స్టేషను, తపాలా, టెలిఫోను, కార్యాలయములు కలిసి మునిసిపాలిటీగా చెలామణీ అవుతుంది. దాదాపు 30 వేల జనాభా.

కాన ఏ నరసరావుపేటో, ఒంగోలో మరొకటో అనే తంపులూరి నిష్ప్రయోజనంగా ప్రజలకే పనాయ సాధనమైన మార్కాపురం జిల్లా కేంద్రంగా నిర్ణయించుట ఉచితం. అట్లుగాక పరిపాలకులు న్యాయ విరుద్ధంగా చేయరని విశ్వసిస్తున్నాము. అలా చేయనియడల జిల్లా నిర్మాణానికి లక్షలాది డబ్బువెచ్చించక యథాతథంగానే ఉంచి పాలిమేరలోని యితర జిల్లాకు చెందిన తాలూకాలైన పొదిలి, దర్శి తాలూకాలను మార్కాపురం తాలూకాలో చేర్చుటం అత్యవసరం.

ఇట్లు,
వి. వి. రమణయ్య,
మార్కాపురం

ప్రభుత్వం ప్రదర్శించే అతి తెలివి: దాని అప్రయోజకత్వం

మహాశయా,

(1) భారత ప్రభుత్వం 1962.63 లో ఎమర్జన్సీ ఇండస్ట్రియల్ ట్రబుల్స్ (అనుమానములు) స్వల్పకాల వ్యవధిలో కొన్ని కోట్లు ఖర్చుపెట్టి డిఫెన్సు, నాన్ డిఫెన్సు అను పేరుతో కొన్ని వేలమంది విద్యార్థులకు ట్రబుల్స్ యిచ్చి సర్టిఫికేట్లు యిచ్చి పంపివేసి యున్నారు. అందు డిఫెన్సు ట్రబుల్స్‌కలుగుతే మనవారికి పెన్షనిచ్చి విద్యార్థులకు సర్టిఫికేటు యిచ్చారు. ఎందుకు పరికిచ్చారు అంగు ప్రభుత్వము నెలకొల్పి యున్నారు. ఇంటర్వ్యూలకు కొద్దిలు మరి ఇంటర్వ్యూలోనికి రానియక పోవడము జరిగినది. దీని ఏమయినై దినపత్రికలు ప్రచురించిన ఏమిదర్శయిన నేటికిని తెలుసుకోనలేదు.

(2) ప్రభుత్వమువారు ప్రొహిబిషన్ డిస్టాన్సెంటు నెలకొల్పి కొన్నికోట్లు రూపాయలు నిబ్బంధితవిరళపుట్లు క్రింద వ్యయం చేయుచున్నారు మధ్యపానమును అరికట్టుటకు బదులు ప్రొహిబిషన్ పన్నిన తరువాత తాగుడు అలవాటు లేనివాళ్ళు అలవాటుకు గురియైనారు.

3. లోగడ ప్రభుత్వముబంగారుకంట్రోలు పట్టుపెట్టి దానిని నమ్మకమైన సెంట్రల్ ఎక్సయిజ్‌వారికి యిచ్చియున్నారు. తీరా కొంగరబంగారములు పట్టుకొని వస్తువులు గల ఆసామీలను రకరకాలు యిబ్బందులు పెట్టి, అనికే వారు కేసులు పెట్టబడినవి వాళ్ళ ఆనందగారం అగౌరవ పోవడం, ఆ సొత్తు ఆఫీసర్ల ఇంట్లో చేరడము జరుగుచూ యున్నది. పెద్ద మహాపాత్రను వదలి చేపి పూజారులుగా పని చేయుచున్న అమాయక ప్రజలపై దాడిచేస్తూ వారిని నానాహింసలూ చేస్తూయున్నారు.

4. ప్రభుత్వ ఆహార రహదార్ల నిబంధన చేయడం మూలంగా పౌర సరఫరా శాఖ పోలీసు శాఖ దొంగరవాణా స్థాయిను పట్టుకొని షాహూకార్ల వద్దనుండి కొంతలంచము గుంజుకొని ఆ స్థానములు వదిలివేయుచున్నారు. తీరా మార

మద్రాసులో బియ్యం ధర తగ్గింపు

మే 15 నుంచి కిలో 1కి 11 పైసలు తగ్గించి అమ్మడానికి ఏర్పాటు

మద్రాసు, మే 9

చట్టబద్ధ రేషనింగ్ అమలులో గల మద్రాసు, కోయంబత్తూరు నగరాలలోని రేషన్ డిపోలలో ఇప్పుడు కిలో 1 కి 77 పైసల చొప్పున ప్రజలకు అమ్ముతున్న ముతక, మధ్యరకం బియ్యం మే 15 వ తేదీ నుంచి కిలో 1 కి 66 పైసలు చొప్పున అమ్ముతారు.

ఇలా తక్కువ ధరకు అమ్మినందువల్ల వచ్చే నష్టాన్ని భర్తీ చేయడానికి డి. ఎమ్. కె ప్రభుత్వం సబ్సిడీ యిస్తుంది. మద్రాసు, కోయంబత్తూరు నగరాలలో ఇలా అమ్మే బియ్యానికి ప్రభుత్వం సాలీనా రు. 1,97,00,000 లు సబ్సిడీ చెల్లించవలసి వుంటుంది.

దీని విషయమై డి. యమ్. కె. మంత్రి వర్గం చేసిన నిర్ణయాలను నిన్న ఇక్కడ ఆహార మంత్రి శ్రీ మతై జగన్ ప్రకటించారు.

అనధికార రేషనింగ్ అమలులో గల ఇతర వట్టణాలలో సైతం తక్కువధరకు బియ్యం సరఫరా చేసే పథకాన్ని దశలవారీగా అమలు జరుపుతామని ఆయన తెలిపారు.

మేలురకం బియ్యం ధర పెంచబోమని ఆయన వివరించారు. దాని ధర కిలో 1కి 92 పైసలుగానే వుంటుంది.

అనధికార రేషనింగ్ అమలులోగల ప్రాంతాలలోకూడా ఈ సబ్సిడీ పథకం వర్తింపచేస్తే మద్రాసు ప్రభుత్వం ఈపథకం క్రింద సాలీనా రు. 12కోట్లు అదనపు ఖర్చును భరించవలసి వుంటుందని ఆయన తెలిపారు.

బెంగాల్‌లో ధనిక రైతుల ఆరుకట్టు

దొంగనిల్వలు బయటకు లాగడానికి ప్రభుత్వనిర్ణయం

కలకత్తా, మే 9

పశ్చిమ బెంగాల్‌లో భూస్వాములు దాచిన ఆహార దొంగ నిల్వలను బయటకులాగటానికి వామపక్ష ప్రభుత్వం నిన్న నిర్ణయించింది.

ఆహార అదనపు నిల్వలను సరిగా ప్రకటించక, కప్పిపుచ్చిన భూస్వాములను అత్యవసర సభ్యుల చట్టం క్రింద అరెస్టుచేసి, సంవత్సర కాలంపాటు శిక్ష విధించే నిబంధనను గట్టిగా అమలు జరపాలని కూడా బెంగాల్ మంత్రివర్గం నిర్ణయించింది.

గ్రామ పంచాయతీ సాయిలో ఏర్పాటు చేస్తున్న అఖిలపక్ష ధాన్య సేకరణ కమిటీల నాయకత్వంలో దొంగ నిల్వలను బయటకులాగే కార్యక్రమాన్ని బెంగాల్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అమలు జరుపుతోంది.

పదేకరాల మాగాణీ భూమిగాని, 12 ఎకరాల పెట్టుభూమిగానిగల భూస్వాములంతా తమవద్ద గల ఆహార నిల్వలను గురించి వెంటనే ప్రభుత్వానికి తెలియజేయాలని జారీచేసిన ఉత్తర్వును భూస్వాములు ఇంతవరకు పాటించలేదు

ఉదాహరణకు ముర్షీదాబాద్ జిల్లాలో పట్టాదారులలో మూడుశాతం తమవద్దగల ఆహార నిల్వలను ప్రకటించవలసి వుండగా కేవలం 111 మంది మాత్రమే తమ వద్దగల ఆహార నిల్వలను గురించి ప్రభుత్వానికి తెలిపారు.

రేపు జిల్లా మేజిస్ట్రేటుల సమావేశం జరుగుతున్నది. ఈ సమావేశానంతరం నిర్బంధ ధాన్యసేకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు జరుపుతుంది.

యు. పి. లో ధరల నరికట్టే కఠిన చర్యలు

ఐక్య సంఘటన ప్రభుత్వ సంకల్పం

లక్నో, మే 9

ఉత్తరప్రదేశ్‌లో నిత్యజీవితావసర వస్తువుల ధరలను కంట్రోలు చేయడానికి ఐక్యసంఘటన ప్రభుత్వం కఠినమైన చర్యలు గైకొనాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది

ఐక్యసంఘటన వెయిపలగల ఒకానొక రాజకీయపక్షం ప్రోద్బలంతో వ్యాపారులలోని ఒక వర్గం ఉద్దేశపూర్వకంగా నిత్యజీవితావసర వస్తువులను అహంతంగా పెంచి వేస్తున్నట్లు వివిధ జిల్లాల నుంచి వస్తున్న వార్తలనుబట్టి తెలుస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న పత్రికా ఎలేకరులకు వెల్లడించారు.

ధాన్యసేకరణ ఉత్తర్వులను ఆ రాజకీయ పార్టీ ప్రోద్బలంతో ధనిక రైతులు ఉల్లంఘిస్తున్నారని కూడా ఆ ప్రతినిధి వివరించారు.

ఈ ఐక్య సంఘటన ప్రభుత్వం ఎక్కువ రోజులు నిలవదు కనుక భయపడవలసిన పని లేదని ఆ రాజకీయ పార్టీవారు ప్రచారం చేస్తూ,వ్యాపారులకు, ధనికరైతులకుతోడ్పాటు కల్పిస్తున్నారు.

ధరల పెరుగుదలను అరికట్టడానికి, ఐక్య సంఘటన ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన చర్యలను తలపెట్టి నిర్ణయించినదని, ఇందులో భాగంగా ప్రతి సమస్యను ఎంతధరకు అమ్మవలెనో ప్రకటించగలమని ప్రభుత్వం ప్రతినిధి తెలిపారు.

రాష్ట్రపతి ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

ఉపరాష్ట్రపతిగా 5 సంవత్సరాలు గడిచిన తర్వాత ఇప్పుడు డాక్టరు జాకీర్ హుస్సేన్ రాష్ట్రపతి బాధ్యతలను స్వీకరించనున్నారు.

రాజ్యసభ అధ్యక్ష పదవిలో 5 సంవత్సరాలుండి వివిధపక్షాల ప్రశంసలనందుకున్నారు.

జాతీయ విద్యా విధాన రూప కల్పనకు ఆయన గణనీయమైన కృషి చేశారు.

ఢిల్లీలో జాతీయ ముస్లిం విశ్వవిద్యాలయ ఏర్పాటుకు రూప కల్పన చేశారు డాక్టర్ జాకీర్ హుస్సేన్.

గత సంవత్సరం మలేసియా విశ్వవిద్యాలయం డాక్టరు జాకీర్ హుస్సేన్‌కు గౌరవ పట్టాను ప్రదానం చేసింది.

సరళమైన భాషలో చిన్న చిన్న వదాలలో, లోతైన భావాలను హృదయానికి హత్తుకునేట్లు వ్యక్తీకరించగల మేధావులలో ఒకరుగా ఆయనను పరిగణిస్తూ వుంటారు.

విద్యా వ్యాప్తికి, విద్యా ప్రమాణాల పెరుగుదలకు ఆయన అనేక విలువైన సూచనలు చేశారు. విద్యపట్ల ఆయన దృక్పథం ఒక ప్రత్యేక విశిష్టతను సంతరించుకొన్నట్టిదిగా భావిస్తాము.

1897 ఫిబ్రవరి 8 నఆయన జన్మించారు. శ్రీ జాకీర్ హుస్సేన్ తండ్రి న్యాయవాది. ఇత్యాదులని ఇస్లామియా హైస్కూలులో ఆయన చదువుకున్నారు. ఆ తర్వాత అలిఘర్‌లోని ఎమ్. ఎ. డి. కళాశాలలో ఉన్నత విద్యనభ్యసించారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్‌పై మహాత్మా గాంధి భావాల ప్రభావం ఉన్నప్పటికీ తన చదువు ముగించుకొని రాజకీయాలలో చేరకూడదని నిర్ణయించుకొని కొంత మంది యువకులతో కలసి భారతదేశ పరిస్థితులకు తగిన జాతీయ విద్య విధానాన్ని రూపొందించాలనే నిశ్చయానికి వచ్చారు. ఎంతో కష్టపడి అలిఘర్‌లో ఒక విద్యాలయాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత ఆ విద్యాలయాన్ని ఢిల్లీకి మార్చారు. జమియా మిల్లియా ఇస్లామియా పేరుతో అలరారుతున్న విద్యాలయమిదే.

1937 లో గాంధీ బేసిక్ విద్యావిధాన సూత్రాన్ని ప్రతిపాదించినప్పుడు, బేసిక్ విద్యపై ఏర్పాటుచేసిన జాతీయ కమిటీకి అధ్యక్షితవహించేందుకు డాక్టర్ హుస్సేన్‌ను గాంధి నిర్ణయించారు. పనిలోపాడుకొన్న బేసిక్ విద్యావిధాన ప్రచారంలో డాక్టర్ హుస్సేన్ ప్రముఖస్థానాన్ని నిర్వహించారు.

జామియా మిల్లియా విద్యాలయ నిర్వహణలో 22 సంవత్సరాలు గడిచిన డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌ను 1948 లో అలిఘర్ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ బాధ్యతలను స్వీకరించవలసిందిగా ఆహ్వానించారు. 1956 వరకు ఆయన ఆ పదవిలో ఉన్నారు. అలిఘర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గానూ, విద్యా కమిటీలలో సభ్యునిగానూ వుంటూ: డాక్టర్ హుస్సేన్ విద్యారంగానికి ఎనలేని కృషిచేశారు.

బిహార్ గవర్నర్‌గా 1957 జూలై 6 న డాక్టర్ హుస్సేన్ నియమితులయ్యారు. 5 సంవత్సరాలపాటు ఆ పదవిలోఉన్నతర్వాత 1962 మే 13 న ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు.

శ్రీ కోకా అభినందన

మద్రాసు, మే 9

రాష్ట్రపతి బాధ్యతల నిర్వహణలో డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్రపతిగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ గెలుపొందిన సందర్భంగా, ఆయనను అభినందిస్తూ, రాష్ట్రపతి పదవికి ప్రతిపక్షాల అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ కోకా సుబ్బారావు ఒక ప్రకటన చేశారు.

ఆయన తన ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు.

ఈ ఎన్నిక దేశంలోని ప్రజాస్వామిక శక్తులను పటిష్టం చేసిందని ఆశిస్తున్నాను. ఈ ఎన్నికలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులందరికీ నా అభినందనలు అందచేస్తున్నాను"

ఈరోజు రాత్రి తాను బెంగుళూరు వెళ్తున్నానని అక్కడ నుండి మే 15 న ఉదయం మద్రాసు వెళ్లానని శ్రీ కోకా సుబ్బారావు తనను కల్సుకొన్న పత్రికా విలేకరులకు తెలియజేశారు.

మీ భవిష్యత్ కార్యక్రమమేమిటని పత్రికా విలేకరులు ప్రశ్నించగా, ఆ విషయాన్ని సరిచింతర్వాత ఆలోచిస్తానని చెప్పారు.

ప్రధాని ఇందిరాగాంధి అభినందనలు

రాష్ట్రపతి యెన్నిక ప్రకటించిన అనంతరం ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి డా॥ జాకిర్ హుస్సేన్‌ను కలుసుకొన్నారు. అంతకు ముందు డా॥ జాకిర్ హుస్సేన్‌తో టెలిఫోనులో సంభాషించి అభినందనలు తెలియచేసింది.

అజయ్‌ముఖర్జీ సందేశం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీఅజయ్ ముఖర్జీ డా॥ జాకిర్‌హుస్సేన్‌కు సందేశం పంపిస్తూ ఆరోగ్యంగానూ సంతోషంగా వుండాలని ఆశిస్తున్నానని అన్నారు.

వి. వి. గిరి సందేశం

ఉప రాష్ట్రపతిగా యెన్నికయిన శ్రీ వి. వి. గిరి డా॥ జాకిర్ హుస్సేన్‌కు సందేశం యిస్తూ భారత రిపబ్లిక్ అధ్యక్షుడుగా ఆయనను యెన్నుకొన్న భారతదేశం గర్వించాలని తెలిపారు.

కామరాజ్ హర్షం

రాష్ట్రపతిగా జాకిర్ హుస్సేన్ ఎన్నిక నావడం, మతకీలక రాజ్యాంగ వ్యవస్థకు విజయం అని కాంగ్రెస్ అధ్యక్షుడుకామరాజ్ అన్నారు.

కాంగ్రెస్ సూత్రాలలో మతలౌకిక రాజ్యాంగ వ్యవస్థ ఒకటని ఆయన అన్నారు.

రాష్ట్రపతిగా జాకిర్‌హుస్సేన్‌ను ఎన్నుకొంటూ కాంగ్రెస్‌పార్టీ, భారత ప్రజలుగుండా అభినందించదగిన అదర్శాలలో తన నమ్మకాన్ని పునరుద్ఘాటించినది, అని చాలా మంచి విషయమని ఆయన అన్నారు.

మురార్జీ సంతోషం

ఉపప్రధాని మురార్జీదేశాయ్ డా॥ జాకిర్ హుస్సేన్‌కు అభినందనలు తెలియచేస్తూ, రాష్ట్రపతి ఎన్నిక ఫలితం, కాంగ్రెసు దేనికైతే నిలబడుతుందో దానికి తార్కాణం అని అన్నారు.

రామమనోహర్ లోహియా వ్యాఖ్య

"రాజకీయాలనుండి పైదోలాలని కోరికలుగలుగుతున్నది. అయితే జాతి జీవన్మరణాల మధ్య పోరాటం జరుగుతున్నది. ఒక మాసంలో రాసున్న సందేశాన్ని యెదుర్కొన దానికి సన్నద్ధం కావాలి" అని డా॥ రామమనోహర్ లోహియా, డా॥ జాకిర్ హుస్సేన్ విజయంపై పత్రికల వారు అడుగగా అన్నారు.

"ఈ ప్రభుత్వం ఒక సంక్షోభంనుండి మరో సంక్షోభంలోనికి పోతున్నది" అని అన్నారు.

మధులిమాయె, యస్. యం. జోషి విచారం

తిరువనంతపురం, మే 9

రాష్ట్రపతి యెన్నిక పరిణామం తమను విచారం కలుగుతుందని అఖిలభారత సోషలిస్టు పార్టీ అధ్యక్షులు, లోక్ సభలోని యస్.యస్.పి. పక్ష నాయకులు శ్రీ యస్.యం. జోషీ, శ్రీ మధులిమాయేలు నేడిక్కడ పత్రికల వారితో ప్రసంగిస్తూ అన్నారు. డా॥ హుస్సేన్ గెలుస్తాడని అనుకొన్నామని, అన్నారు.

ప్రారంభం నుండి ప్రతిపక్షాల మధ్య నిలకడ లేదని, అన్నారు.

శ్రీ సుబ్బారావు ను ప్రతిపాదించడానికి 7 పార్టీలు ఆంగీకరింప చేయడం అద్భుత విషయమైనా ప్రతిపక్షలలో ఆశించినంత ఐక్యత రాలేదని మధులిమాయే అన్నారు.

దీనివై ప్రతిపక్షాలు మరింత కృత నిశ్చయులై ఐక్యత సాధించి పుంజుకోవలసిన విధంగా జరిగిపుండేదని అన్నారు.

సుబ్బారావు అభ్యర్థిత్వాన్ని డి. యం. కె. అభ్యర్థి శ్రీ అన్నాజగన్ సూచించాడనీ, మార్క్సిస్టు నాయకులు రామమూర్తి సూచించలేదని అన్నారు. దానికి రామమూర్తి తాను అంగీకరించామనిగూడా అన్నారు.

రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, మే 9

ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన అభ్యర్థి రాష్ట్రపతిగావడం సంతోషకరమని, ఎన్నికలు అనంతరం ప్రస్తుత భారత రాజకీయ పరిస్థితి యిదితగదు, దాదు దర్పాలతో రాష్ట్రపతి ఆసనం యిరకటంవు సురక్షితంగా కొనసాగలేదు.

ప్రస్తుతం రాష్ట్రపతి యెన్నిక ఫలితం మేరకు సంతోషించారు.

కాంగ్రెసుకు ప్రజలిచ్చిన కొత్త ఆదేశం

"కాంగ్రెసు సోషలిస్టు ఫోరం" కొత్తసిద్ధాంతం

న్యూఢిల్లీ, మే 9

ధరల పెరుగుదల నిరోధన, ఆదాయపు పన్నుల, నంపద కేంద్రీకరణ నిరోధక కార్యక్రమం కాంగ్రెసు చేపట్టాలని సార్వత్రిక ఎన్నికలలో ప్రజలిచ్చిన కొత్త ఆదేశమని కాంగ్రెసు సోషలిస్టుఫోరమ్ కన్వీనరు శ్రీ ఎస్. ఎస్. మిరాజ్కర్ "సంక్షోభం, దేశం, కాంగ్రెసు" శీర్షిక క్రింద ప్రకటించిన థీసిస్‌లో పక్కుణించారు.

ప్రజలిచ్చిన ఈ కొత్త ఆదేశాన్ని అమలు జరపడానికి, తన బాధ్యతక పాత్రను నిర్వర్తించడానికి కాంగ్రెసు నిజమైన సోషలిస్టు అధునిక రాజకీయ పక్షంగా రూపొందాలని అయిన వివరించారు.

ఈ థీసిస్‌ను అఖిల భారత కాంగ్రెసు సంఘ సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల సభ్యుల పరిశీలనకు పంపుతున్నారు.

ఇవి వచ్చే ఎ. ఐ. సి. సి. సమావేశంలో పరిశీలనగా అవకాశం వుంది.

ఎన్నికల అనంతరం దేశంలో పెద్దరాజకీయ గందరగోళపరిస్థితి ఏర్పడింది. ఈ ప్రతిష్టంభనను అధిగమించడం ఎలాగా ఇందుకు రాజకీయశక్తుల బలాబలాలలో నవతరాకం తీసుకురావడం ఎలాగా అని ఈ థీసిస్‌లో ప్రశ్నించారు.

కాంగ్రెసు ఆశయాలతో ఏకీభవిస్తున్న సోషలిస్టు గ్రూపులతోను, అభ్యుదయకర ఇండిపెండెంట్ గ్రూపులతోను కలిసి ఉమ్మడి కార్యక్రమాన్ని అమలు జరపడానికి మిశ్రమ ప్రభుత్వం స్థాపించాలన్న సూచనను ఈ థీసిస్‌లో సుముఖభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెసు నాయకత్వం పూర్తిగా రాజులవలె ప్రవర్తిస్తున్నారని ఈ థీసిస్‌లో విమర్శించారు. ఎన్నికలలో కాంగ్రెసు పొందినపరాజయాలకు కాంగ్రెసులోని నిర్మాణ పక్షం, ప్రభుత్వ పక్షంకూడా బాధ్యులేనని ఇందులో తెలిపారు.

అమెరికా బాక్సింగ్ ఛాంపియన్ పై ఫెడరల్ జూరీ అక్కసు

బాస్టన్, మే 8

సైన్యంలో చేరడానికి వెంటనే హాజరు కావలసిందిగా అధికారులు ఇచ్చిన ఉత్తర్వును నిరాకరించినందువల్ల బట్టాన్ని ఉల్లంఘించాడని ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ కాసియస్ క్లే పై ఫెడరల్ గ్రాండ్‌జూరీ నేరారోపణ చేసింది.

క్లే తనకు తానే వచ్చి పోలీసులకు పట్టుబడుతాడని క్లే లాయర్లు తనతో చెప్పినట్లు అమెరికా ప్రభుత్వ న్యాయవాది తెలియజేశారు.

తాను ముస్లిం మతగురువునన్నకారణంతో యుద్ధంలో చేరడానికి క్లే నిరాకరించిన విషయం పాఠకులకు తెలుసు.

44 మంది అమెరికన్ సైనికుల హతం

నిస్సైనికమండలంలో భీషణ సమరం

సైగాన్, మే 9

నిస్సైనికమండలంవద్ద ఉత్తరవియత్నాం సైన్యాలకు అమెరికా సైనికులకు భయంకర పోరాటం సాగుతున్నది. అమెరికా సైనికులు 44 మంది చనిపోయారనీ, 110 మంది గాయపడ్డారని అమెరికా సైనికాధికారులు చెప్పారు.

అమెరికా సైన్యాలున్న కొండపైకి ఉత్తరవియత్నాం సైనికులు తోసుకొనివెళ్లి ఉభయులకు సంకుల సమరం జరిగింది.

తాము190మంది వియత్నాం సైనికులను చంపినట్లు అమెరికా ప్రకటించింది.

22 మంది జూదరుల అరెస్టు

రు. 472 ల రొక్కం పట్టివేత

విజయవాడ, మే 9

విజయవాడలోని అరండల్ పేట, కొత్త పేటలో కొన్ని జూద గృహాలపైన నిన్న రాత్రి స్థానిక పోలీసులు దాడులు చేశారు. 22 మంది జూదరులను అరెస్టు చేశారు. వారివద్ద 472 రూపాయల రొక్కం స్వాధీనం చేసుకున్నారు.

ముందే అందినదనే. ప్రధానమంత్రి ఆమె సహచరులు అన్నివిధాలా పని చేశారు. కాబట్టి వేరే ఆలోచించవలసిన అవసరం లేదు. పాతన్నేహితుడైన డా॥ జాకిర్ హుస్సేన్‌కు సాంప్రదాయ శుభాకాంక్షలను తెలియచేయగలనని ఆశిస్తున్నాను. ఆయన అలంకరించే కొత్త స్థానంలో ఆయన సంతోషంగా వుండలేరని నేను అనుకొంటున్నాను.

రామ సుభాగ్‌సింగ్ వ్యాఖ్య

రాష్ట్రపతి యెన్నిక కిన్నిక పలితం అవకాశవాదుల ఓటమి చేసిందని, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డా॥ రామ సుభాగ్‌సింగ్ అన్నారు.

బ్రహ్మానందరెడ్డి సంతోషం

డా॥ జాకిర్‌హుస్సేన్ ఎన్నికపట్ల సంతోషం వెలిబుచ్చుతూ, ఆంధ్రప్రదేశ్ సంబంధించి, భారతీయ ముఖ్యంగా మహాత్మాగాంధీజీ కొండరు ప్రతిపక్షాలకు ఓటుచేశారనిఅన్నారు.

పశ్చిమ రావల్పిండి నగరంలో ఇటీవల ఒక టూరిస్టు బస్సుకు నిప్పంటుకుని 15 మంది మరణించారు.

పంజాబ్ శాసన మండలి సమావేశం

వాయిదా: ప్రతిపక్షం అభ్యంతరాల ఫలితంగా

చండీగఢ్, మే 9

కాంగ్రెస్ ప్రతిపక్షంవారు కల్పించిన ఆటంకం ఫలితంగా నేడు పంజాబ్ శాసన మండలి సమావేశాన్ని సభాపతి వాయిదా వేశారు.

సభా నాయకుని ఎన్నిక జరగనందువల్ల సమావేశం జరగడానికి వీల్లేదని కాంగ్రెస్ పక్షంవారు పట్టుబట్టారు.

సమావేశం ప్రారంభంకాగానే, కాంగ్రెస్ పక్ష నాయకుడు శ్రీ కన్వర్‌లాల్ శర్మ లేచి, ప్రభుత్వం శాసనమండలికి నాయకుణ్ణి నియమించ నందువల్ల, నిబంధనల ప్రకారం సభా కార్యక్రమాలు జరపడానికి వీల్లేదని అభ్యంతరం చెప్పారు.

అర్థికమంత్రి శ్రీ బలదేవ్‌సింగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి శాసనసభా వ్యవహారాల్లోనిమగ్నులై వున్నందువల్ల యీవిషయం ఒక నిర్ణయం చేయలేకపోయారనీ, రెండు మూడు రోజుల్లో సభానాయకుని నియామకం జరుగుతుందనీచెప్పారు. సభా కార్య కలాపానికి ఆటంకం లేకుండా, ఈ విషయానికి సంబంధించిన సభా నిబంధనను తాత్కాలికంగా నిలిపి వుంచాలని కోరారు.

కాంగ్రెసుపక్ష సభ్యుడు శ్రీ హన్స్‌రాజ్ శర్మ తాము యిందుకు సమ్మతించేలేదన్నారు. అర్థికమంత్రి అభ్యర్థనను మన్నించ లేకపోయారు.

సభలో సుమారు అర్థగంటసేపు వాగ్వాదాలు జరిగిన తదుపరి సభాపతి సమావేశాన్ని వాయిదావేశారు.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ కృషిలో ప్రాథమిక విజయం

శ్రీ కె. యల్. రావు ప్రకటన

హైదరాబాదు, మే 8

శ్రీశైలం ప్రాజెక్టుకు పునాది వేసేందుకు తవ్వకం పని ప్రారంభించడానికి ముందు ఎదురైన ప్రాథమికమైన కష్టాలను అధిగమించడం జరిగిందనీ, అని ఇంజనీరింగ్‌కు చెందిన సమస్యలనీ కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. యల్. రావు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి వచ్చిన తర్వాత నేడు యిక్కడజరిగినసమావేశంలో చెప్పారు.రెండుకాపర్‌డామ్‌లకు మధ్య నీరు పూరకుండ చెయ్యవలసిన పని విజయవంతంగా పూర్తయిందని, ఆ పని ఇంజనీరింగ్‌కి సంబంధించిన ప్రధానమైన సమస్య అనీ అన్నారు.

వచ్చే మాసం వర్షాలవల్ల వచ్చే వరదలకు యిప్పుడు నిర్మింపబడివున్న రెండు కాపర్‌డామ్‌లు నిలబడాలనీ, కాపర్‌డామ్‌పైన 50 అడుగుల ఎత్తున వరదనీరు ప్రవహిస్తుందనీ అన్నారు. అందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోబడుతున్నాయని కూడాచెప్పారు. కాపర్‌డామ్‌ల నిర్మాణానికి రు.1½ కోట్లు ఖర్చయిందని తెలియజేశారు.

కాపర్‌డాంల మధ్య నీరు పూరకుండాచెయ్యడంలో విజయం సాధించగలిగాం, కనుక, వచ్చే సంవత్సరం డాముకు పునాదినిర్మాణం ప్రారంభిస్తామని అన్నారు.

వచ్చే రెండు సంవత్సరాల్లోను డాం పని క్రమ బద్ధంగానేజరిగి పోతుందనీ, అందుకు నిధుల కొరత ఆటంకరావనీ చెప్పారు. తర్వాత మాత్రం ఎక్కువ నిధుల సమస్య ఉత్పన్నమవుతుంది.

డాం నిర్మాణం పూర్తయిన తర్వాత ఏర్పడే రిజర్వాయరుకు శ్రీశైలం రిజర్వాయరు అని పేరు పెడతారని కూడా చెప్పారు.

పంచాయతీ రాజ్ పద్ధతికి రాజు కమిటీ సిఫారసులు విరుద్ధం

ప్రదేశ్ పంచాయతీ రాజ్ మండలి కార్యవర్గ విమర్శ

హైదరాబాద్, మే 8

జిల్లా పరిషత్తుల నిర్వహణలో ఎం. టి. రాజు కమిటీ చేసిన సిఫారసులు ప్రజాస్వామిక వికేంద్రీకరణ పద్ధతికి, పంచాయతీరాజ్ విధానానికి పూర్తిగా వ్యతిరేకమని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మండలి కార్యవర్గ ప్రత్యేక సమావేశం తీవ్ర ఆంక్షేపవ్యక్తంచేసింది.

జిల్లా స్థాయిలో అర్థికాభివృద్ధి త్వరితం చెయ్యాలనే సుదృఢంతో ఎం. టి. రాజు కమిటీ సిఫార్సులను చేసినప్పటికీ, ప్రజాస్వామిక సంస్థల స్థానంలో నిరంకుశాధికార వర్గాన్ని పటిష్టం చేసినందువల్ల ఆ ప్రయత్నం నెరవేరదని కార్యవర్గ తీర్మానంలో తెలియజేసింది. పై ఉద్దేశం నెరవేరాలంటే మహారాష్ట్రలో అనుసరిస్తున్న పరిపాలన సంస్కరణల సిఫారసుల మేరకు జిల్లా స్థాయిలో అన్ని అభివృద్ధిశాఖలను జిల్లా పరిషత్తు నిర్వహణ క్రిందికి తీసుకురావాలని కూడా ఆ తీర్మానంలో తెలియజేశారు. పరిశీలన సంస్కరణల కమిటీ సిఫార్సులు ప్రజాస్వామ్యానికి అనుసంధానంగా వున్నాయనీ, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములవడానికి అవకాశం వుందనీ, అందుచేత ఆ సిఫార్సులనుఅనుసరించాలనీ కూడా తెలియజేసింది.

శ్రీ కె. యల్. మృతి

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం శ్రీ కె. యల్‌కు జోహార్లు అర్పిస్తూ, ఆయన కుటుంబానికి తన గాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది " అని ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గం తరపున శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ఒక ప్రకటన గావించారు.

జోస్యభట్ల సంతాపం

"కామ్రేడ్ కె.యల్. నరసింహం మరణ వార్త నాకు నిరుత్సాహపాటులా తెలియవచ్చింది. వినితం అంటా కార్మికసేవకు అంకితం చేసినవారు కె.యల్. శ్రీఆంధ్రకార్మికోద్యమం ప్రముఖ కార్మిక సేవకుణ్ణి, నాయకుణ్ణి కోల్పోయింది. ఆయన కివే నా జోహార్లు. వారి కుటుంబానికి హార్దిక సానుభూతి తెలుపుతున్నాను." అని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ పై దుర్వార్త విన్నవెంటనే సంతాపం ప్రకటించారు.

శ్రీ యస్. సత్యనారాయణ రెడ్డి, జోస్యభట్ల రాక

రేపు జరిగే మహోపన్యాసంలో పాల్గొనడానికి ఏ. సి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ గుంటూరు వచ్చారు. ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యదర్శివర్గ సభ్యుడు. శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగూడా యింటిలో పాల్గొంటారు.

మహోపన్యాసానికి కార్మికుల సన్నద్ధం

రేపు జరిగే మహోపన్యాసంలో గుంటూరులోని 30 వేలమంది కార్మికులు పాల్గొనడానికి సన్నాహాలు చేస్తున్నారు.

అన్ని బోనాకు కంపెనీలు, జూట్‌మిల్లు, మున్సిపల్ కార్మికులు యింటిలో పాల్గొనవలసి వస్తుంది, పిలిచి రేపు మూసివేస్తారు.

గుంటూరుపట్టణ బోనాకు కార్మికసంఘం వి. ఐ.టి.సి. లేబర్ యూనియన్, యన్.టి.సి. లేబర్ యూనియన్. ఐ.యల్.టి.డి. కార్మిక సంఘం, జూట్‌మిల్లు కార్మిక సంఘం, మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యాన యీ మహా సభకు యేర్పాటు చేయడానికి నిర్ణయించారు.

పట్టణ కమ్యూనిస్టు కౌన్సిల్ సంతాపం

శ్రీ నరసింహం ఆకస్మిక మృతికి గుంటూరు పట్టణ కమ్యూనిస్టు సమితి సంతాపం తెలియ చేసింది.

శ్రీ కనపర్తి నాగయ్య, మల్లయ్యలింగం సంతాపం

శ్రీ కె. యల్. నరసింహం ఆకస్మిక మృతికి, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్య, గుంటూరు పట్టణ బోనాకు కార్మికసంఘ కార్యదర్శి శ్రీ మల్లయలింగం సంతాపం తెలియచేస్తూ ప్రకటించారు.

విజయవాడపట్టణ మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ సంతాపం

శ్రీ కె.యల్. నరసింహం ఆకాల మృతికి విజయవాడ పట్టణ మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేసింది.

పట్టణ మార్క్సిస్టుపార్టీ కార్యాలయంలో శ్రీతమ్మినపోరాజు అధ్యక్షతన తగు సమావేశం జరిగింది.

శ్రీ నరసింహం కుటుంబానికి సంతాపం తెలియచేసింది.

పిల్లలమర్రి సంతాపం

శ్రీ కె యల్. నరసింహం ఆకస్మిక మృతిచెందారని విని నేను యెంతో నిర్ఘాంతపోయాను. ఆయన నాకు వ్యక్తిగతంగా స్నేహితుడు. రాజకీయ జీవితంలో నా సహచరుడు. ఆయన మరణం కార్మికవర్గ ఉద్యమానికి ఎంతో నష్టం. నాకు వ్యక్తిగతంగా కూడా పెద్దనష్టం. ఆయన కుటుంబానికి నా సంతాపం తెలియచేస్తున్నాను. అని కమ్యూనిస్టు నాయకులు శ్రీ పిల్లలమర్రిపెంకటేశ్వర్లు శ్రీ నరసింహం మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తెలిపారు.

శ్రీ రాజబహదూర్‌గౌడ్ సంతాపం

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు, శ్రీ కె. యల్. నరసింహం ఆకస్మిక మృతికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ రాజబహదూర్‌గౌడ్ సంతాపం తెలియచేస్తూ ఒక ప్రకటన యిచ్చారు. కార్మిక ఉద్యమానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని ఆయన తన ప్రకటనలో తెలియచేశారు.

వై. వి. కృష్ణారావు సంతాపం

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శాసనమండలి సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు శ్రీ కె.యల్. నరసింహంమృతికి సంతాపం తెలియచేస్తూ, యీ విధంగా అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీ కె.యల్. నరసింహం గుండెపోటుతో గుంటూరులో అకాలమరణం చెందారన్న వార్త నన్ను దిగ్భ్రాంతుణ్ణి చేసింది. శ్రీ నరసింహంగారిమరణంకార్మికోద్యమానికి తీరనిలోటు.

ఆయన మరణానికి ప్రగాఢ సానుభూతాన్ని తెలియ చేస్తూ శోకపూరితులు అయిన వారి కుటుంబానికి న

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ చట్టం, 1956 ననుసరించి స్థాపించబడినది)

హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు.

ఇందుమూలముగా తెలియచున్నదేమనగా శ్రీ వి. భాస్కరాపుగారి జీవితముపై యివ్వబడిన పాలసీ నెం. 37091052 పాయినదని తెలియవచ్చినది. ఈ రోజు నుండి, నెల రోజులలోపు మా కెవరైనా ఆక్షేపణలు చేరకున్న తరిగి డూప్లికేటు పాలసీ జారీ చేయబడును.

(సం.) బి. రాము,
డివిజనల్ మేనేజరు.
హైద్రాబాద్, 10.5.67.

వేలం నోటీసు

ఫారెస్టు డిపార్టుమెంటు ఆంధ్ర ప్రదేశ్

1967-68 సం॥ భద్రాచలం సౌత్ డివిజన్ భద్రాచలం తాలూకా కూనవరం వరంగల్ రాజమండ్రిపురం, చింతూరు, లక్కవరం రేంజిలలో డిపార్టుమెంటువారు టింబరు తీసివేయగా మిగిలిన పల సాయపు కేకు కన్వర్షన్ కూపులు, లక్కవరం రేంజిలోని లక్కవరం యిన్లు బాంబూ కూపు I ది 19-5-67 మధ్యాహ్నం 2 గంటలకు భద్రాచలం సౌత్ డివిజన్ ఫారెస్టు ఆఫీసు వారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని భద్రాచలం నార్తు డివిజన్ ఆఫీసులో బహిరంగముగా వేలం వేయబడును. గాన కావలసిన వారు వేలం వరతులు మిగతావివరములు శ్రీ జిల్లా ఫారెస్టు ఆఫీసు, భద్రాచలం సౌత్ డివిజన్ భద్రాచలం వారికి వ్రాసిగాని స్వయముగా గాని తెలుకొనవచ్చును.

(సం) యం ఎ హాఫీజ్,
జిల్లాఫారెస్టు ఆఫీసరు, భద్రాచలం సౌత్ డివిజన్
భద్రాచలం, 25-4-67.

గందరగోళంలో రాజస్థాన్ శాసనసభ వాయిదా

జైపూర్, మే 8

రాజస్థాన్ శాసనసభలో కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్షాల సభ్యులు బలంపై కొనుగోలు ఒక రిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో నేటి సాయంత్రం గందరగోళం ఏర్పడింది.

తమను ఎత్తుకు పోయారని సంయుక్త దళ్ ఆరోపించటం నిజంకాదని కాంగ్రెసు పక్షంతో కలిసిపోయిన జనసంఘ్ సభ్యుడు శ్రీకాంతకుమార్ గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలిపేనే తీర్మానంపై ప్రసంగిస్తూ విమర్శించారు.

కొంతమంది ప్రతిపక్ష సభ్యులకు కాంగ్రెసు మధ్యం పోయిస్తోందని ప్రతిపక్ష సభ్యులు విమర్శించగా, ప్రతిపక్ష సభ్యులతో కలిసి కొంతకాలం తాను వున్న ప్పుడు మద్యాన్ని ప్రవహింపజేశారని ఆరోపించారు.

దాంతో ప్రతిపక్ష సభ్యులు నిరసన తెలియజేస్తూ బల్లలపై కొట్టారు. తరవాత ఏం జరిగిందీ వినబడనేలేదు. రాంకుమార్ ప్రసంగం పూర్తికాకుండానే సభ వాయిదా పడింది.

జియోలాజికల్ ఉద్యోగుల సంఘ కార్యవర్గ ఎన్నికలు

హైద్రాబాదు, మే 9

జియోలాజికల్ ఆఫీస్ వోగుల సంఘ సర్వసభ్య సమావేశం సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. ఖాన్ అధ్యక్షతన మే 7 ఉదయం జరిగింది.

వచ్చే సంవత్సరానికి సంఘ కార్యకర్తలుగా యీ క్రిందివారిని ఎన్నుకున్నారు:

అధ్యక్షుడు శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. శేషగిరిరావు. శ్రీ ఎం. ఎ. నారిఖాన్, ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. ఖాన్, సంయుక్త కార్యదర్శులు శ్రీ డి. వెంకటరెడ్డి, శ్రీ బి. యాదగిరి, శ్రీ ఎం బాలయ్య, కోశాధికారి శ్రీ మహమ్మద్ అజీముద్దీన్, మరో 8 మందితో కార్యవర్గం ఎన్నుకోబడింది.

ఇంగ్లాండులో భారత జట్టుచే 3 వికెట్లకు 128 పరుగులు

క్లబ్ క్రికెట్ కాన్ఫరెన్స్‌పై మొదటి రోజు ఆట వివరాలు

న్యూ. (ఇంగ్లాండు), మే 9

ఇక్కడి క్లబ్ క్రికెట్ కాన్ఫరెన్స్‌లో రెండు రోజులపాటు జరిగే క్రికెట్ మ్యాచ్‌లో నిన్న ఆట ముగిసే సమయానికి భారత క్రికెట్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది.

ఎక్కువ ఎండ లేకుండా, చాలాసార్లు వర్షం జల్లులు పడువల్ల. క్లబ్ క్రికెట్ కాన్ఫరెన్స్, భారతీయ జట్లమధ్య క్రికెట్ పోటీ ప్రారంభం కావడంలో కొంత ఆలస్యం జరిగింది.

మబ్బులు విడిపోయి ఆకాశం తెలివిచ్చి కొంచెం ఎండకాయడంతో భారత జట్టుకు ధైర్యం చిక్కింది. ఆటప్రారంభించినరెండు గంటల 33 నిమిషాలలో భారతజట్టు మూడు వికెట్ల నష్టానికి 128 పరుగులు తీయగలిగాను. ఆట ప్రారంభించిన 30 నిమిషాలకే వీరు 33 వికెట్లు కోల్పోవలసి వచ్చింది. వీరి అంతా తడితడిగా వున్నా చాలా నైపుణ్యంగా ఆడారు.

ఇంగ్లాండులో పర్యటిస్తున్న భారతక్రికెట్ జట్టులో, పటౌడీనవాబ్, బోర్డే, కుందరన్ చంద్రశేఖర్, గుహ, హనుమంత్‌సింగ్, మోహల్, నర్సేశ్, సుబ్రహ్మణ్యం, వెంకట రాఘవన్, వడేకర్, ఎన్నెండవ ఆటగాడుగా ప్రసన్న వున్నారు.

ఇక్కడి స్థానిక భారతీయులు రెండు జట్లకు సన్మానం చేశారు.

హడ్డు హిట్టింగ్ బాట్స్‌మెన్‌గా పేరు తెచ్చిన కుందరన్ మొదట్లో అక్కడి పరిస్థితులకు అలవాటుపడ లేకపోయారు. తర్వాత తర్వాత నెమ్మదిగా కోలుకున్నారు.

కుందరన్‌తో ఆటప్రారంభించిన నర్సేశ్, తన మామూలు ధోరణిలో, ప్రతి గ్రౌండ్‌లోను సిక్సర్స్ కొట్టారు.

స్కోరు వివరాలు: (మొదటి ఇన్నింగ్స్) కుందరన్ 42, నర్సేశ్ - 46, వడేకర్ 12, బోర్డే (నాటౌట్) 22, వెంకట రాఘవన్ (నాటౌట్) 1, ఎక్స్‌ట్రాలు 5 మొత్తం మూడు వికెట్లకు 128 పరుగులు.

ఫుట్‌బాల్ పోటీలో ఎత్లెండ్ రిక్రియేషన్ క్లబ్ ఫైనల్స్‌కు చేరిక

కారికల్, మే 9

ఇక్కడ జరుగుతున్న సయిద్ నాగ్జీ మెమోరియల్ ఫుట్‌బాల్ పోటీలో నిన్న జరిగిన డబుల్-లెగ్ సెమీ-ఫైనల్స్‌లో ఎత్లెండ్ రిక్రియేషన్ క్లబ్, ఎం. ఇ. జి. బెంగుళూరు జట్టుపై 2-1 స్కోరు తేడాతో విజయం సాధించి, ఫైనల్స్‌లోకి చేరుకుంది.

కోవిలపట్టిలో హాకీ టోర్నమెంటు డ్రా

కోవిలపట్టి, మే 9

శ్రీ జి. కె. నాయుడు హాకీ టోర్నమెంటు పోటీలు, కోవిలపట్టి స్పోర్ట్స్ క్లబ్‌కు, డి. సి. డబ్ల్యూ. జట్లు మధ్య నిన్న సాయంత్రం ఇక్కడ ప్రారంభమైనాయి. ఉభయ జట్లు ఒక్కొక్క పాయింటు గెల్చుకోవడంతో ఆట డ్రా అయింది.

చాలా సేపటివరకూ కోవిలపట్టి జట్టు 1-0 స్కోరుతో ఆట ప్రారంభించింది. ఆట రెండవ సగంలో బెంగుళూరు జట్టు కూడా ఒక పాయింటు స్కోరు చేయడంతో రెండిటి మధ్య స్కోరు సమానమైంది.

స్త్రీల పరుగు పందెంలో ప్రపంచ రికార్డు

టోక్యోలో, మే 9

13 సంవత్సరాల వయస్సు గల ఒక విద్యార్థిని, 28 మైళ్ళ పరుగు పందాన్ని 3 గంటల, 15 నిమిషాల, 22.8 సెకండ్లలో పూర్తిచేసి ప్రపంచ స్త్రీల పరుగు పందెంలో కొత్త రికార్డును సృష్టించింది.

బేటన్ కప్ హాకీ పోటీలో తూర్పు బెంగాల్ విజయం

కలకత్తా, మే 9

బేటన్‌కప్ హాకీ పోటీలో, నిన్న జరిగిన ఫైనల్స్ పోటీలో ఖిలాయ్ స్టీల్ ప్లాంట్ స్పోర్ట్స్ క్లబ్‌పై తూర్పుబెంగాలు జట్టు ఒక్క గోలు ఆధిక్యతతో విజయం సాధించింది.

ఒక్క పెనాల్టీ స్ట్రోక్‌వల్ల, ఆట రెండవ సగం ప్రారంభమైన నాలుగవ నిమిషంలో, ఈగోల్‌ను ఇన్‌సైడ్ లెఫ్ట్ రహ్మాన్ చేశారు.

బేటన్‌కప్ పోటీలో తూర్పు బెంగాలుకు ఇది నాల్గవ విజయం.

వాలీబాల్ పోటీలో ఆంధ్ర పోలీసుజట్టు సెకండ్ రౌండుకు చేరిక

బరగర్, మే 9

ఇక్కడ జరుగుతున్న అఖిల భారత వాలీబాల్ టోర్నమెంటు పోటీలో, కుట్టి యాడి తమిళ్‌క్లబ్ జట్టుపై, ఆంధ్ర పోలీసు జట్టు మూడు స్ట్రెయిట్ గేమ్స్ చేసి రెండవ రౌండ్‌కు చేరుకుంది.

బీహారులోని సాంఘిక విద్రోహ శక్తులు

అణచివేతకు ఐక్యసంఘటన

ప్రభుత్వం నిర్ణయం

ధన్‌బాద్, మే 9

సాంఘిక విద్రోహ శక్తుల్ని తీవ్రంగా అణిచివేయడానికి బీహారు ఐక్యసంఘటన ప్రభుత్వం నిశ్చయించినట్టు బీహారు రాష్ట్ర పోలీసుశాఖ మంత్రి శ్రీ రామానంద్ తివారీ నిన్న ఇక్కడ వెల్లడించారు.

సాంఘిక విద్రోహ కార్యక్రమాల్ని కొన్ని శక్తులు విద్యార్థుల్లో ప్రేరేపిస్తున్నవని ఆయన పేర్కొన్నారు.

ధన్‌బాద్ జిల్లా పోలీసు అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఇటువంటి అవాంఛనీయమైన శక్తుల్ని తుడిచిపెట్టేందుకు పోలీసులు చేసే ప్రయత్నాలకు ప్రభుత్వం చేయూతనిస్తుందనీ ఆయన తెలియ చేశారు.

రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో క్రమక్రమంగా తగ్గుతున్న నేరాల సంఖ్య ను ఉదహరిస్తూ, పోలీసులు ఇంకా ఎంతో అప్రమత్తతతో వుండాలని ఉద్బోధించారు.

శ్రీ తివారీ స్వయంగా హాకీ పోలీసు కానిస్టేబుల్, పోలీసుల్ని ఉదహరించి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసుల సాధక బాధకాలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు.

అలమండలో అగ్నిప్రమాదం 300 ఇళ్లు దగ్ధం

విజయనగరం, మే 8

విశాఖజిల్లా కృంగవరపుకోట తాలూకా అలమండగ్రామంలో మే 4 వ తేదీన అగ్ని ప్రమాదం సంభవించి సుమారు 300 ఇళ్ళు కాలిపోయినవి. 25 ఆవులు, 35 పందులు, 120 కోళ్ళు, 2 గడ్డివాములు కాలిపోయాయి. ఆస్తినష్టం 50 వేలరూపాయలు వుంటుందని అంచనా. విజయనగరం నుండి ఫైర్ సర్వీసు ఆఫీసరు శ్రీ వెంకటేశ్వరరావు వారి సిబ్బంది వెళ్ళి మంటలార్పుటలో కృషి చేశారు. (వి.వి.)

బీహారుసహాయనిధికి ఫ్రెండ్సు కల్చరల్ అసోసియేషన్ వారిచే రు. 51 ల విరాళం

విజయవాడ, మే 9

బీహారు ఇకు బాధితులకు పంపిన గోధుమ, విజయవాడ ఫ్రెండ్సు కల్చరల్ అసోషియేషన్ (దుర్గాపురం) వారు, డా॥ వెంటి సూర్యనారాయణగారికి రు. 51 లను నిన్న అందజేశారు.

రైఫుల్ శిక్షణ

న్యూఢిల్లీ, మే 9

టోక్యోలో జరగబోయే ప్రథమ ఆసియన్ షూటింగ్ ఛాంపియన్ షిప్‌పోటీలో పాల్గొనే నిమిత్తం, భారత జాతీయ రైఫుల్ అసోసియేషన్ అభ్యర్థులను నిర్ణయించడానికి, శిక్షణ ఇవ్వబోతోంది. ఫ్లాటిక్లబ్, ట్రాప్ స్కీట్ పద్ధతులలో శిక్షణ. ఈనెల 11 వ తేదీ నుంచి ప్రారంభమై 14 వ తేదీ వరకు జరుగుతాయి.

1966 లో లెనిన్ శాంతి బహుమతి గ్రహీతలు

మాస్కో, మే 8

వివిధ దేశాలమధ్య శాంతి అభివృద్ధికి అంతర్జాతీయ లెనిన్ బహుమతులను 1966 సంవత్సరానికి యీ క్రిందివారికి యిచ్చినట్టు అంతర్జాతీయ లెనిన్ బహుమతి కమిటీ ఇటీవల మాస్కోలో ప్రకటించింది.

మార్టిన్ నిమోలోయర్ ఫాస్టర్ (పశ్చిమ జర్మనీ), అబ్రహాం ఫీవర్ (లాయరు, దక్షిణాఫ్రికా రిపబ్లిక్), కరాకాయరు డేవిడ్ అల్‌ఫారో సిక్విరోస్ (మెక్సికో), బదాన్ మాలిక్ షోలార్ (జెకోస్లోవేకియా), కరాయరు రాక్ వెల్ కెంటు (అమెరికా), హెర్బర్టు వార్నకే (జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్) లకు అంతర్జాతీయ లెనిన్ బహుమతులు యివ్వబడ్డాయి.

కేంద్రంలోను రాష్ట్రాలలోను ప్రతిపక్ష పాలన

కమ్యూనిస్టులతో కూడా కలసి ఏర్పరచడానికి శ్రీ రంగా సంసిద్ధత

హైదరాబాదు, మే 8

రాష్ట్రాల్లోను, కేంద్రంలోను కాంగ్రెసు పాలనకు బదులు ప్రతి పక్షాల పాలన నెలకొల్పడానికి కమ్యూనిస్టులతోకూడా స్వతంత్ర పార్టీ కలవడానికి తాను సహాయ పడతానని అన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వాన్ని తొలగించడానికి ప్రజలంతా ఐక్యమైనట్లుగానే ప్రజం విజ్ఞప్తి మేరకు అవినీతి కరమైన కాంగ్రెసు పాలనను తుడుచుటానికి అన్ని రాజకీయపార్టీలు ఐక్యంకావలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు.

రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ సుబ్బారావు ఓటమి చెందానికి అప్రతిష్ఠాకరమని స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు యస్. జి. రంగా నేడిక్కడ చెప్పారు.

ఎన్నిక ఫలితాన్నిగురించి యిన్నాళ్ళు ఆలోచించడం అవసరమని ప్రతిపక్ష పార్టీల నాయకులు తెలియచేసిన అభినందనలకు సమాధానంగా యిక్కడ జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

సుబ్బారావు విజయానికి మంచి అవకాశాలు కలవని అంతకుముందు పత్రికల వారితో ప్రసంగిస్తూచెప్పారు. శ్రీ వి. వి. గిరికి ప్రకాశ్‌వీరశాస్త్రి, ఆయన అనుయాయులు, జనకాంగ్రెసు సభ్యులు ఓటు చేసివుంటారని, కాని రాష్ట్రపతి స్థానానికి కాంగ్రెసు నిలబెట్టిన అభ్యర్థికి వారు ఓటు చెయ్యరనీ అన్నారు.

రంగా సేవలను, త్యాగాన్ని ప్రశంసిస్తూ శాసనసభలో మార్క్సిస్టు పక్ష నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి, జనసంఘపక్ష నాయకుడు శ్రీ వై. సి. రంగారెడ్డి శ్రీ బుచ్చిరెడ్డి (యస్. యస్. పి.). శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, స్వతంత్రపార్టీ మాజీ శాసనసభ్యుడు శ్రీ రాజగోపాల్‌రెడ్డి ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ అడ్వొకేటు జనరల్ నరసరాజు అధ్యక్షత వహించారు. కాంగ్రెసు మండలి మాజీ అధ్యక్షులు శ్రీ మాచనాటి హనుమంతరావు హాజరయారు.

గౌరవ మేజిస్ట్రేట్లకు అదనపు అధికారాలు

హైదరాబాదు, మే 8

గౌరవ మేజిస్ట్రేటుల సంఘం, ప్రభుత్వం వద్దకు రాయబారం పెట్టిన ఫలితంగా ప్రభుత్వం వారికి అదనపు అధికారాలను యిచ్చింది.

హైదరాబాదు సిటీ పోలీసు చట్టంక్రిందను తెలంగాణా ప్రాంతం జారీ చట్టంక్రిందను వచ్చే నేరాలను యికనుంచి గౌరవ మేజిస్ట్రేటులు విచారించవచ్చునని ప్రభుత్వ ప్రకటనద్వారా తెలియజేసింది.

హోల్డియా నూనె శుద్ధి పరిశ్రమ

కేంద్ర ప్రభుత్వ స్వాధీనంలో ఉండగలదని వెల్లడి

న్యూఢిల్లీ, మే 9

ఫ్రాన్స్, రుమేనియా సంస్థల ఆర్థిక, సాంకేతిక సహకారంతో నిర్మింపబడే హల్డియా ఆయిల్ రిఫైనరీ పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలో వుంటుందని వెల్లడైంది. ఇది 25 లక్షల టన్నులనూనెను శుద్ధిచేస్తుంది.

పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖలోని ఒక అధికార ప్రతినిధి మాట్లాడుతూ, ఫ్రెంచ్, రుమేనియా సంస్థలతోసంభాషణలు పూర్తిఅయ్యాయని, ప్రాజెక్టు నిర్ణాయక దశలో వున్నదని తెలియజేశారు.

ఈ నెలాఖరిలోగా ప్రభుత్వం ఈ విషయంపై ఒక నిర్ణయానికి రావచ్చునని కూడా ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

హల్డియా నూనెశుద్ధి కర్మాగారానికి అయ్యే మొత్తం ఖర్చు రు. 45 కోట్లు.

ఉత్తర బొంబాయిలోని ఒక రబ్బరు ఫ్యాక్టరీలో నంచివేయబడిన ప్రేమాను పలితంగా ఒక వ్యక్తి మృతిచెందాడు. అయిదుగురు వ్యక్తులు గాయపడ్డారు.

బీహారు నిధికి కేరళలో రు 3 లక్షలుపైగా వసూలు

తిరువేంద్రం, మే 9

బీహారు ఇకు సహాయనిధికి విరాళంగా కేరళలో ఈ నెల ఆరవ తేదీ వరకూ రు. 3 లక్షల 343 లు సేకరించడం జరిగినట్లు ఒక అధికారి పత్రికా ప్రకటన చేశారు.

శ్రీ కనకదుర్గా లక్కీ ప్రైజులు

(ప్రా॥ బొమ్మిశెట్టి వెంకటేశ్వరరావుగారు, గాంధీనగర్, విజయవాడ-3

26-2-67 వ తేదీన తీయవలసిన డ్రా, 7-5-67 వ తేదీన తీయడమైనది.

డ్రా ఫలితములు

నెం.	టికెట్టు నెం.	వస్తువు పేరు.
1.	8597	లాంబెట్టా స్కూటరు
2.	2870	నేషనల్ ఎల్క్ట్రోనిక్ రేడియో
3.	10301	నేషనల్ ఎల్క్ట్రోనిక్ రేడియో
4.	3723	స్టీలు బ్రాండు సైకిలు
5.	16724	స్టీలుబ్రాండు సైకిలు
6.	16000	టేబుల్ ఫ్యాన్
7.	11653	టేబుల్ ఫ్యాను
8.	1611	శ్రీ వెంకటేశ్వరదమికి వడము
9.	16703	"
10.	9632	స్టీలు వాటరు డ్రమ్ము
11.	8371	స్టీలు వాటరు డ్రమ్ము

ఇతర 163 చిన్న బహుమతులు వచ్చిన వారికి. పోస్టులు ద్వారా తెలియచ్చబడును.

బొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు.

భద్రాచలం - శ్రీ గోపాలకృష్ణ కళామందిరంలో
ఏ. వి. యం. వారి
లేత మనసులు
100 వ రోజు

లేత మనసులు చిత్రమును ఆదరించి, భద్రాచలంలో 100 రోజులు విజయవంతముగా ప్రదర్శించుటకు కారకులయిన పురజనులకు, థియేటరు యజమానులకు యివే మా కృతజ్ఞతాభి నందనలు.

ఏ. వి. ఎమ్. లిమిటెడ్

విజయవాడ 10-5-67 | అనిల్ ప్రభాస్ ఎడిటర్ ప్రెసెన్ నవయుగ ఫిలిమ్స్

తెండరు నోటీసు

కృష్ణాజిల్లా దివితాలూకా చినకళ్లేపల్లి గ్రామపంచాయితీ ఏరియాలో యీ క్రింది పనులు చేయుటకు చినకళ్లేపల్లి పంచాయితీ సర్పంచ్‌గారిచే ది 19-5-67 మధ్యాహ్నము 3 గంటల 30 ని లోగా సీలు చెందరులు కోరబడుచున్నవి. రిజిస్టర్డ్ కంట్రాక్టు దారులు మాత్రమే పెట్టవలయును. టెండరులు అదే రోజు 3 గంటల 45 ని॥ లకు తెరవబడును. యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

నెం	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు మొత్తం
1.	బ్రాహ్మణవెడువు రోడ్డుగల నూతికి పక్కెం కట్టుటకు	రు. 130/-	రు. 65/-
2.	బ్రాహ్మణగుంటవద్ద పైపుకల్వర్టుకట్టుట	రు. 750/-	రు. 40/-
3.	గచ్చుబావివద్ద పైపుకల్వర్టు కట్టుట	రు. 750/-	రు. 40/-

గుత్తికొండ ఉద్దండరామయ్య,
సర్పంచ్,
చినకళ్లేపల్లి పంచాయితీ.
దివి తాలూకా (కృష్ణాజిల్లా)



ఆద్యంతము అబాలగోపాలాన్ని అలరిస్తున్న అత్యద్భుత చిత్రం
కథలో కథనంలో నవ్యత్వం
ప్రతిపలుకులో చరిత్రాత్మక సంఘటనలను-
ప్రతిపాటలో అమందానందాన్ని కల్గిస్తూ
ప్రజారంజకంగా మున్నెన్నడు కనివినియెరుగని
"రికార్డుబ్రేక్" కలెక్షన్లతో తెలుగు చలనచిత్ర
రంగంలో అన్నివిధాల అపురూప చిత్రంగా శ్లాఘింప
బడుతున్న గొప్పజానపద చిత్రరాజం...

విశ్వశాంతి వారి
కలసివుంటే కలదు సుఖం

నిర్మాత U. విశ్వేశ్వరరావు, B.Sc;
దర్శకత్వం C.S. రావు, B.A (Litt)
సంగీతం... K.V. మహదేవన్

డిస్ట్రిబ్యూటర్స్:-
ఆంధ్ర.. జోతీపిక్చర్సు
నైజాం.. వాణీ ఫిలిమ్సు
సీడెడ్.. జయలక్ష్మీ పిక్చర్స్
గుంటూరు జిల్లా.. విశ్వశాంతి
డిస్ట్రిబ్యూటర్స్-విజయవాడ
నెల్లూరు జిల్లా.. మాధవి పిక్చర్స్
(జోతీ పిక్చర్స్ రిలీజ్)
మైసూరు..
సదరన్ మూవీస్,
బెంగుళూరు.

రచన.. T.P. మహారథి · కెమెరా.. G.K. రాము · కళ.. S. కృష్ణారావు · కూర్పు.. R. హనుమంతరావు · నిర్వహణ.. K. రాధాకృష్ణ

విశాలాంధ్ర విలాస సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాటంరాజు గోపాలరావు, ప్రధాన సంపాదకులు: ఏటుకూరి బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4